17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
గురువారం | 13 జూన్ 2024 | పేజీలు 12



## గుట్టుచప్పుడు కాకుండా మార్చేశారు

ఆ మందులు తమవి కాదంటూ కొత్త డ్రామా

డీఎంహెచ్ ఓ కు తెలియకుండా మందులను మార్చేసిన సిబ్బంది

ఈ వ్యవహారంలో అంతా ప్రశ్నార్థకమే...

వ్యవహారంలో అనేక అనుమానాలు

మందులు భద్రపరిచే చోట దాచి ఉంచిన వైనం

అక్రమంగా నిలువ ఉంచిన మందులను పరిశీలిస్తున్న డిఎంహెచ్ఓ డాక్టర్ ఈ బి దేవి

04



## ముగ్గురు ముగ్గురే...

ఆల్ ఆర్ ఫ్రెషర్స్..

04

### అనుభవం.. రాజకీయ చాతుర్యం... విధేయతకు పట్టం...

అమాత్య శేఖరులు గా పయ్యావుల కేశవ్.. సత్య కుమార్.. సవిత..

తొలిసారి గెలుపొందినా క్యాబినెట్ లో చేరిన సత్య కుమార్.. సవిత

మూడు దశాబ్దాల కేశవ్ అనుభవానికి పట్టం...

సార్వత్రిక 2024 ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన కూటమి బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. గత ఏడెనిమిది రోజులుగా అనంతపురం జిల్లా నుండి మంత్రివర్గంలో ఎవరికి అవకాశం వస్తుందన్న చర్చ పొలిటికల్ సర్కిల్స్ తో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొనసాగింది. దాదాపు అర డజన్ కు పైగా శాసనసభ్యుల పేర్లు ప్రధానంగా వినిపించాయి. అయితే అందరి అంచనాలను తలకిందలు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన క్యాబినెట్ లోకి ఇదివరకు మంత్రులుగా పనిచేయని వారిని తీసుకున్నారు.

అనంతపురం విద్య మేజర్ న్యూస్

03 సందేహమేలా... మహాలక్ష్మి "రాజీ "నామాలు!?











### 18న జరగాల్సిన శ్రీ ముత్యాలమ్మవ్వ దేవర

# జాతర వాయిదా ...



- ముత్యాలమ్మవ్వ ఆలయ ప్రధాన పూజారి ఇంట విషాదం..
- పూజారి బంధువుల్లో ఒకరు మృతి...
- విషాదంలో కుటుంబ సభ్యులు..
- వచ్చే ఏడాది ఘనంగా దేవర కార్యక్రమం చేపట్టేలా చర్యలు తీసుకుంటాం
- ఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగారాజుస్వామి

**గార్లదిన్నె న్యూస్:** మహిమాన్వితురాలు, లోకాలనేలే జగన్మాత గుంతకల్ జి. కొట్టాలలో కొలువుదీరిన ముత్యాలపేట శ్రీ ముత్యాలమ్మవ్వ వారి దేవర మహోత్సవం కొన్ని అనివార్య కారణాలవల్ల వాయిదా పడింది. ఈనెల 18వ తేదీన అంగరంగ వైభవంగా అమ్మవారి దేవర మహోత్సవం చేపట్టేందుకు ఇప్పటికే ఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగరాజు స్వామి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కానీ వారి బంధువుల్లో ఒకరు అనారోగ్యం తో సోమవారం మృతి చెందారు. దీంతో ఆలయ ప్రధాన పూజారి కుటుంబ సభ్యులు చింతిస్తున్నారు. ఇంట్లో అశుభ కార్యం ఉన్నందున అమ్మవారి దేవర మహోత్సవ వేడుకలను వాయిదా వేస్తున్నట్లు ఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగరాజు స్వామి తెలిపారు. వచ్చే ఏడాది అమ్మవారి దేవర మహోత్సవం ఘనంగా చేపడతామని తెలిపారు. భక్తు లందరూ సహకరించాలని కోరారు.

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిని కలిసిన రాయల్ మురళి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రివర్యులు, తెలంగాణ బిజెపి పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీమోహన్. కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కడంపై ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం.. డి హీరేహాల్‌లో లైవ్ టెలికాస్ట్ ఏర్పాటు



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర మంత్రి మండలి ప్రమాణ స్వీకారోత్సవాన్ని మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నాలుగోసారి ప్రమాణ స్వీకారం చేయనున్న కార్యక్రమాన్ని ప్రజలు పార్టీ నాయకులు మరియు ప్రజాప్రతినిధులు స్వయంగా వీక్షించాలని డి.హీరేహాల్ మండల కేంద్రంలో ని ఎంపీడీవో కార్యాలయంలో లైవ్ టెలికాస్ట్ ఏర్పాటు చేసిన మండల పరిషత్ అధికారులు ఈ కార్యక్రమానికి ఉదయం 10గంటలకే ప్రజలు, ప్రజా ప్రతినిధులు, మహిళలు మరియు పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా హాజరయ్యారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేస్తుంటే ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున ఈలలు కేరింతలు వేస్తూ, టపాసులు పేలిస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం కార్యక్రమం అనంతరం ఇక్కడ హాజరైన ప్రతి ఒక్కరిలోనూ ఆనందం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి మండల కార్యదర్శి నాగలి రాజు మరియు మాజీ ఎంపీటీసీ పుష్పవతి, ఎంపీడీవో బలరాం, మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పయ్యావుల కేశవ్ అను నేను

### మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినందుకు... సంబరాలు చేసుకున్న తెలుగు తమ్ముళ్ళు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** 2024 జరిగిన ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన టిడిపి పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా, మంత్రిగా ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ బుధవారం కేసరపల్లిలో ప్రమాణ స్వీకారం చేసినందుకు బెలుగుప్ప మండల కేంద్రంలో తెలుగు తమ్ముళ్లు ఎన్టీఆర్ సర్కిల్ నందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి కేక్ పంచుకుంటూ టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ మంత్రి పదవి రావడంతో ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధి బాటపడుతుందని, అంతేకాక బెలుగుప్ప మండలం కూడా అభివృద్ధి చెందుతుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వన్నూరు స్వామి, మాజీ ఎంపిటిసి కంచరాముడు, బిజెపి మండల కన్వీనర్ వన్నూరు స్వామి, సీనియర్ నాయకులు వెంకటరామిరెడ్డి నాయకులు ధనుంజయ రెడ్డి, బాలాజీ, శివ, రుద్ర, చంద్ర, వన్నూరు స్వామి, భైనే నారాయణస్వామి, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఆకాశమే హద్దుగా

# టిడిపి నేతల సంబరాలు

**చంద్రన్న ప్రమాణ స్వీకారం.. నేతల ఆనందోత్సవాలు**

**దగ్గుపాటి సూచనతో అనంతపురం జిల్లా కేంద్రంలో భారీ స్థాయిలో సంబరాలు**

**ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం.. పసుపు రంగులు చల్లుకుంటూ నృత్యాలు**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** టిడిపి అధినేత చంద్రబాబు నాల్గవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం సందర్భంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో టిడిపి నేతల సంబరాలు అంబరాన్నంటాయి. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనతో టిడిపి నాయకులు నగరంలో పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఆర్ట్స్ కళాశాల ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఆ తర్వాత భారీ కేక కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పసుపు రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ హోరెత్తించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఐదేళ్లపాటు వైసిపి నాయకులు రాష్ట్రాన్ని నాశనం చేశారని అన్నారు. అధ్వాన్న పరిస్థితుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను చంద్రబాబు అయితేనే గాడిన పెట్టగలరని.. అందుకే ఆయనకు ప్రజలంతా ఏకపక్షంగా తీర్పునిచ్చారన్నారు. నేటి నుంచి ఆంధ్రప్రదేశ్ కు మంచి రోజులు వచ్చాయని అన్ని వర్గాల ప్రజలు సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా చంద్రన్న పాలన సాగిస్తారని అన్నారు. అలాగే అనంతపురం అర్బన్ నియోజకవర్గం దగ్గుపాటి ఆధ్వర్యంలో అభివృద్ధి బాటలో పయనిస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కృష్ణంరాజు, మాజీ నగర అధ్యక్షుడు కృష్ణకుమార్, నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, మాజీ కార్పొరేటర్ రహమత్ బి, తెలుగుదేశం పార్టీ నాయకులు మణికంఠ బాబు, చేపల హరి, సంగా పవన్, వేలూరు మారుతి నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### అనంతలో వాడవాడలా

# టిడిపి నాయకుల సంబరాలు

**చంద్రబాబు,మోడీ, పవన్ ఫోటోలకు పాలాభిషేకాలు**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ ఏర్పాటుతో సంబరాలు అంబరాన్నంటాయి. చంద్రబాబు సహా మంత్రుల ప్రమాణస్వీకారం సందర్భంగా అనంతపురం నగరంలో సంబరాలను హోరెత్తించారు. 26వ డివిజన్ లో తెలుగుదేశం పార్టీ నాయకుడు తమ్మినేని వేణుగోపాల్ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. 20 డివిజన్ లో శ్రీమతి షేక్ షరినా, ఆమె తనయుడు షేక్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో నాయకులు తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేసి, కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. తెలుగుదేశం కార్యకర్తలు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుతూ హర్షం వ్యక్తం చేశారు. మైనారిటీ నాయకులు జీలన్, హుస్సేన్ అలీ,దాదు, హాజీ, వెంకటేష్, గురు, వినోద్, రవి, దస్తగిరి, శుభాని, ఖాజ్, హైదర్, ఆశు, దాదు, ఇమ్ము, పిట్టు, శబాజ్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

### మాజీ హోం మంత్రి నిమ్మకాయల చిన్న రాజప్పను కలిసిన అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ టిడిపి నేతలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మాజీ హోం శాఖ మంత్రి, మాజీ డిప్యూటీ సీఎం నిమ్మకాయల చిన్న రాజప్పను అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు జేఎల్ మురళి, బుగ్గయ్య చౌదరి, రాయల్ మురళి, కృష్ణారెడ్డి, లక్ష్మి నారాయణ లు మర్యాదపూర్వకంగా కలిశారు. పెద్దాపురం శాసనసభ్యునిగా మూడవసారి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా నిమ్మకాయల చిన్న రాజప్పను సన్మానించారు. ఈ సందర్భంగా చిన్న రాజప్ప మాట్లాడుతూ.. అనంతపురం అర్బన్ నియోజకవర్గం లో దగ్గుపాటి ప్రసాద్ భారీ మెజార్టీతో గెలవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.





## మంత్రి కొల్లు రవీంద్రను సత్కరించిన అనంత బీసీ నేతలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కొల్లు రవీంద్రను బుధవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో అనంతపురం జిల్లా బీసీ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. అలాగే బెస్త సేవా సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు మేక చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర సమక్షంలో కేక్ కట్ చేశారు. మంత్రి కేక్ తినిపించి మేక చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ యువజన అధ్యక్షులు జస్వంత్ వ్యాస్, పలుకూరు శ్రీనివాసులు, కుల్లాయి బాబు, బాషా, పవన్, కార్తీక్, రాహుల్ పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

### మంత్రికి శుభాకాంక్షలు

# తెలిపిన పరిటాల సునీతమ్మ



**అనంతపురం మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన పెనుకొండ శాసన సభ్యురాలు సవితమ్మకు రాష్ట్ర మాజీ మంత్రి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడలో జరిగిన ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరై అనంతరం రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న ఆమెకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధితోపాటు జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఆమెతోపాటు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ధర్మవరం నియోజకవర్గం ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీఆర్ డ్యాం సమగ్ర పరిశీలన డ్యాం, కాలువల ఆధునీకరణకు చర్యలు చేపట్టాలి

**: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

గార్లదిన్నె, మేజర్ న్యూస్ : మండలం పరిధిలోని ఎంపీఆర్ (మిడ్ పెన్నార్ రిజర్వాయర్) డ్యాంను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సమగ్రంగా పరిశీలించారు. బుధవారం ఎంపీఆర్ డ్యాంను పరిశీలించి డ్యాంలో నీటి నిల్వ, పూర్తిస్థాయి నీటిమట్టం, ఈ సీజన్లో ఎంత నీరు వచ్చే అవకాశం ఉంది, కాలువల పరిస్థితి, ఆయకట్టు ఎంత ఉంది, గెస్ట్ హౌస్ ల స్థితిగతులు, తదితర అన్ని రకాల వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీఆర్ డ్యాం, కాలువల ఆధునీకరణకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. డ్యాం కింద కాలువల పరిశీలనకు అవసరమైన ఎస్టిమేట్స్ కోసం ప్రతిపాదనలు పంపించాలన్నారు. డ్యాం గేట్ల మరమ్మతులు చేయించేలా చూడాలన్నారు. డ్యాం వద్ద టూరిజం అభివృద్ధికి ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. డ్యాం పరిధిలో ఉన్న రెండు కాలువల కింద 77 వేల ఎకరాల ఆయకట్టు ఉండగా ప్రతి సీజన్లోనూ పూర్తిస్థాయిలో ఆయకట్టుకు నీరందిస్తున్నారా లేదా అనేది ఆరా తీసి, చివరి ఆయకట్టు వరకు నీరు అందించేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంపీఆర్ డ్యాం నుంచి గ్రామాలకు తాగునీటి సరఫరా ఇబ్బంది లేకుండా కొనసాగించాలన్నారు. డ్యాం నుంచి ఎలాంటి లీకేజీలు జరగకుండా చూడాలన్నారు. ఈ సంవత్సరం డ్యాం కింద నీటి సరఫరా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎల్.సి ఎస్ఈ రాజశేఖర్, ఈఈ వెంకటరమణారెడ్డి, తహసిల్దార్ హనుమాన్ నాయక్, ఎంపీడీవో వెంకటలక్ష్మి, సీఐ శ్రీధర్, ఎస్సై గౌస్, డిప్యూటీ తహసిల్దార్ విజయకుమార్, వ్యవసాయ అధికారి సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పయ్యావుల కేశవ్ అనే నేను అంతఃకరణ శుద్ధితో... ప్రమాణం చేస్తున్నాను

**ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ను వరించిన అమాత్యుని పదవి**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మూడు దశాబ్దాల తరువాత నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అత్యధికులు ఊహించిన విధంగానే ఉరవకొండ శాసనసభ్యులు పయ్యావుల కేశవ్ కు అనంత జిల్లా నుంచి రాష్ట్ర అమాత్యుని పదవి దక్కింది. కృష్ణాజిల్లా, కేసరపల్లిలో సర్వాంగ సుందరంగా ముస్తాబైన సభ ప్రాంగణం వేదికగా అతిరథ మహారథుల సమక్షంలో అశేష జనవాహిని నడుమ బుధవారం మధ్యాహ్నం ఉరవకొండ శాసనసభ్యులు పయ్యావుల కేశవ్ చేత రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ రాష్ట్రమంత్రిగా ప్రమాణం చేయించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్రమంత్రి నడ్డా, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి రమణ, ఎన్డీఏ ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, ప్రముఖ సినీ నటుడు చిరంజీవితోపాటు రజినీకాంత్ దంపతుల సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర డిప్యూటీ సీఎం గా జనసేనాని పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం ఉరవకొండ శాసనసభ్యులు పయ్యావుల కేశవ్ ప్రమాణం చేశారు. పయ్యావుల కేశవ్ అను నేను శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని, భారతదేశ సార్వభౌమ అధికారాన్ని, సమగ్రతను కాపాడుతానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణ శుద్ధితో నిర్వహిస్తానని, భయం గాని, పక్షపాతం గాని రాగద్వేషాలు గాని లేకుండా రాజ్యాంగాన్ని, శాసనాలను అనుసరించి ప్రజలందరికీ న్యాయం చేస్తానని దైవ సాక్షిగా ఉరవకొండ శాసనసభ్యులు ప్రమాణం చేశారు.1994 శాసనసభ ఎన్నికల గెలుపుతో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన పయ్యావుల కేశవ్ ఇప్పటిదాకా ఏడుసార్లు ఉరవకొండ శాసన సభ్యునిగా తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఇందులో ఐదుసార్లు విజయాన్ని సొంతం చేసుకోగా కేవలం రెండుసార్లు ఓటమిని చవి చూశారు. రాష్ట్రానికి స్థానిక సంస్థల కోట శాసనమండలి సభ్యునిగా, ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ గా పనిచేసిన అనుభవం పయ్యావుల కేశవ్ కు ఉంది. తొలిసారి 1994 లో తప్ప తెదేపా ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో కేశవ్ ఎమ్మెల్యేగా గెలవలేదు. దీంతో ఆయనకు రాష్ట్రమంత్రిగా అవకాశం దక్కలేదు. ఇటీవల జరిగిన తాజా ఎన్నికల్లో పయ్యావుల కేశవ్ 21, 704 వేల అత్యధిక మెజార్టీతో గెలుపు సొంతం చేసుకున్నారు. 30 ఏళ్ల తర్వాత అటు రాష్ట్రంలోనూ ఇటు ఉరవకొండ లోను తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎమ్మెల్యే కేశవ్ కు రాష్ట్రమంత్రిగా పదవి ఖరారైంది.

# అనుమతుల మాటున వ్యాపారం

**అక్రమ వసూళ్లకు దిగుతున్న వైనం**

**ఓ అధికారి, ఇద్దరు అనధికారుల పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు**

**ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన**

**లక్షలు వెనుకేసుకున్న కేటుగాళ్లు**





అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో అవినీతికి అంతేలేకుండా పోయింది. అనుమతుల పేరుతో వసూళ్ల దందాకు దిగిన వైనం ఆలస్యంగా వెలుగు చూసింది. జిల్లాలోని ఏ ఆసుపత్రికి వెళ్లిన వారికి అనుమతులు అందించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖదే కీలక పాత్ర. అనుమతులు లభించాలంటే ముందస్తుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఓ అధికారి అదే శాఖలో కనీస అర్హత లేని ఈ అంశానికి ఎలాంటి సంబంధం లేని ఇద్దరు వ్యక్తులను వెంటేసుకుని యదేచ్ఛగా వసూళ్ల పర్వానికి తెర లేపాడు. ఈ అంశానికి సంబంధించి విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. జిల్లాలోని అత్యంత ఫ్యాక్షన్ నియోజకవర్గం పరిధిలో నిత్యం కక్షలు కార్పణ్యాలతో వార్తల్లో నిలిచే ఆ నియోజకవర్గంలో జరిగిన ఈ తంతు అత్యంత ప్రత్యేకమైనది. అసలు విషయానికి వస్తే ఆ నియోజకవర్గ పరిధిలో ప్రధాన పట్టణంలో ఆసుపత్రికి అనుమతులు అందించేందుకు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న విషయాన్ని తెలుసుకున్న ఆ అధికారి జిల్లా కేంద్రంలో ఇతర విభాగంలో విధులు నిర్వహించే ఇద్దరు అనధికారిక వ్యక్తులను తన వెంట తీసుకొని వెళ్లి వారితో అనుమతులు అందించాలంటే తాము చెప్పిన విధంగా నగదు చెల్లించాలని బేరానికి దిగారు. దీంతో వారు అంత చెల్లించలేమని తమకు కొంతమేర తగ్గించాలని కోరారు. ఇది తమకు మాత్రమే కాదు తమ పై అధికారులకు కూడా ఇందులో వాటా ఉందని చెప్పి వారితో భీష్మించుకు కూర్చున్నారు. అంతటితో ఆ ఆసుపత్రి వ్యవహారం అక్కడి రాజకీయ నాయకుల దృష్టికి రావడంతో వారు వారిని కట్టడి చేసేందుకు చర్యలు చేపట్టారు. దీంతో విషయం తెలుసుకున్న వారు అక్కడి నుంచి చెప్పా పెట్టకుండా పలాయించారు. అనంతరం ఆ ఆసుపత్రి యాజమాన్య సభ్యులు జిల్లా కలెక్టర్ ను స్పందనలో కలిసి ఫిర్యాదు చేశారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**స్పందన ఫిర్యాదు అందింది విచారణ చేస్తాం**

తాడిపత్రి ప్రాంతానికి చెందిన ప్రైవేటు ఆసుపత్రి వారు తమ ఆసుపత్రి అనుమతుల కోసం తనిఖీ కోసం వెళ్లిన అధికారులు డబ్బులు డిమాండ్ చేశారని స్పందన ఫిర్యాదు అందింది. ఎన్నికల హడావుడిలో ఉండి ఆ అంశాన్ని పట్టించుకోలేదు. రెండు రోజుల్లో ఈ అంశానికి సంబంధించి పూర్తిస్థాయి విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటాం. ఇందులో సమగ్ర విచారణ చేస్తాము. అనధికారికంగా వ్యవహరిస్తున్న వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటాం.

**డాక్టర్ ఈ బి దేవి**
**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, అనంతపురం**

**స్పందన ద్వారా ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు**

జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టరేట్ పరిధిలో స్పందనలో సంబంధిత అధికారులపై వారితో పాటుగా వెళ్లిన అనధికారులు పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ అంశానికి సంబంధించి అప్పుడు పెద్ద ఎత్తున చర్చ కూడా సాగింది. ఈ విషయాన్ని బయట పెట్టకుండా వ్యవహారం గుట్టుచప్పుడు కాకుండా ఉండేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. ఎన్నికల సమయం రావడంతో ఈ అంశాన్ని పూర్తిగా తప్పుదోవ పట్టించేశారు. ఎన్నికలు ముగిసిన తరువాత వాటిపై చర్యలు తీసుకుంటారని ఆయా శాఖల అధికారులు ఆశిస్తున్నారు. స్పందన ఫిర్యాదు చేసిన అధికార యంత్రాంగం ఎందుకు పట్టించుకోలేదనేది ప్రస్తుతం ప్రశ్నగా మిగిలింది. ఇందులో బడా బాబుల హస్తం ఉందా లేక కావాలనే అధికార యంత్రాంగం దీనిని తప్పుదోవ పట్టించిందా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ అంశానికి సంబంధించి మరిన్ని కథనాలను మీ ముందుకు తీసుకొస్తాం.

# సందేహమేలా.. మహాలక్ష్మి "రాజీ"నామాలు!?

## అయోమయంలో రియల్ వ్యాపారులు, బిల్డర్లు

- మూడు రోజుల కిందటే అహుడా అధికారి చెంతకు
- మీడియాకు బహిర్గతం కానీ సమాచారం



రాప్తాడు, మేజర్ న్యూస్ :

సందేహమేలా ఆ మహాలక్ష్మి రాజీనామా చేశాడట. ఓ మూడు రోజుల కిందటే అహుడా ఉన్నత అధికారికి తన లేఖను సమర్పించాడట... అయితే ఇది ఇలా ఉంటే ఒక్కొక్కరు ఒక్కొక్క రకంగా ఆ సీటు ( అహుడా చైర్మన్) పదవి రాజీనామా ఆలస్యమయ్యే ప్రతిరోజు కాసుల పండగే అన్న వాదనలు మొదటి నుండి వినిపిస్తున్నాయి. అలాంటి తరుణంలోనే ఆయన రాజీనామా సమాచారం మీడియాకు బహిర్గతం కాకపోవడం, ఇంకా ఆయనే చైర్మన్ గా ఉన్నాడని పలువురు ఉమ్మడి జిల్లాలోని ఆశావాహులు కార్యాలయం ఆయన ఇంటి చుట్టూ తిరుగుతూ ఉన్నారని తెలిసింది. ఇక్కడ కొసమెరుపు ఏమిటంటే ఈ చైర్మన్ పై ఎన్నో మరెన్నో ఆరోపణలు వినిపిస్తూనే ఉన్నాయి. పదవి రాక ముందు వరకు ఆయన అప్పుల్లో ఉండేవాడని, ఈ చైర్మన్ పదవితో ఆస్తులకు లెక్క లేకుండా పోయిందన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి. వ్యవసాయేతర భూమికి ప్లాట్లు వేసి విక్రయించాలంటే అహుడా అనుమతి తప్పనిసరి, అంతే కాదు సుమీ ఇక్కడ ఎకరాకు కొన్ని సెంట్లు మేర భూమి వదలాల్సి ఉంటుంది, అహుడా కు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాల్సి ఉంటుందనీ వినికిడి. ఆ మిగులు స్థలాలన్నీ ఈ లక్ష్మి తన బినామీల పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకున్నాడన్న ఆరోపణలు కూడా వినిపిస్తూ ఉన్నాయి. అసలు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈయన చైర్మన్ గా ఉన్న సమయం నుండి ఇప్పటివరకు ఎన్ని వెంచర్లకు అహుడా పర్మిషన్ ఇచ్చారో ఒక్కసారి పరిశీలిస్తే వాటిలో ఎన్నో విషయాలు కూడా బహిర్గతమవుతాయని కార్యాలయంలోని కొందరు ఉద్యోగులు కూడా గుసగుసలాడుతున్నారు. ఇదే కాదు సుమీ మరొక విషయం కూడా వెలుగులోకి వచ్చింది. కొంతమంది బ్రోకర్ల అవతారం ఎత్తి ఆ లక్ష్మీ మాకు బాగా తెలుసు ఎలాంటి వెంచర్ కైనా అనుమతి ఇప్పిస్తామని, ఆయన పదవీకాలం ఇంకా ఉందని కూడా మోసాలకు సాహసిస్తున్నారని సమాచారం. ఏది ఏమైనా అత్యంత ఆర్థికంగా కీలకమైన ఈ అహుడా చైర్మన్ పదవి మహాలక్ష్మి రాజీనామా చేశాడా? మరో నెల రోజుల పాటు ఆయనే పొడిగించుకున్నాడా? అన్నది స్పష్టంగా తెలియాల్సి ఉంది. చాలామంది ఇది తెలియక రియల్ వ్యాపారులు, పలువురు బిల్డర్లు కార్యాలయం చుట్టూ, ఆయన ఇంటి చుట్టూ తిరుగుతూ ఉన్నారని విశ్వసనీయ సమాచారం.

# ముగ్గురు ముగ్గురే..

▸▸ మొదటి పేజీ తరువాయి

గత టిడిపి ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేసిన కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత లను సైతం సమీకరణల నేపథ్యంలో పక్కన పెట్టారు. అయితే భవిష్యత్తులో వారి కి సముచిత స్థానం కల్పిస్తామని అధిష్టానం బలమైన హామీ ఇచ్చినట్టు సమాచారం.

### ఆల్ ఆర్ ఫ్రెషర్స్..

టిడిపి జనసేన బిజెపి కూటమి ఆధ్వర్యంలో ఏర్పాటైన నూతన రాష్ట్ర ప్రభుత్వంలో అనంతపురం జిల్లా నుంచి మంత్రివర్గంలో ఆల్ ఆర్ ఫ్రెషర్స్ (మంత్రులుగా కొత్త వారికే ) అవకాశం లభించడం గమనార్హం.

### తొలిసారి గెలిచిన క్యాబినెట్ లోకి సత్యకుమార్.. సవిత..

ఆంధ్రప్రదేశ్ శాసనసభకు తొలిసారి ఎన్నికైన ధర్మవరం నియోజకవర్గం ఎమ్మెల్యే సత్య కుమార్, పెనుగొండ ఎమ్మెల్యే సవితమ్మ చంద్రబాబు నాయుడు ప్రభుత్వ క్యాబినెట్ లో మంత్రులుగా అవకాశాన్ని అందిపుచ్చుకున్నారు. అందరి అంచనాలను తలకిందులు చేస్తూ ఈ ఇద్దరు శాసనసభ్యులు సత్యసాయి జిల్లా నుండి ప్రతినిత్యం వహించనున్నారు.

### మూడు దశాబ్దాల కేశవ్ అనుభవానికి పట్టం..

1994 లో తొలిసారి శాసనసభకు ఎన్నికైన ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని సమర్థవంతమైన నాయకుల్లో ఒకరిగా నిలిచారు. అయితే ఆయన రాజకీయ ప్రస్థానంలో మంత్రిగా మాత్రం పనిచేయలేకపోయారు. సరిగ్గా మూడు దశాబ్దాల అనంతరం పయ్యావుల కేశవ్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో ఉరవకొండ నియోజకవర్గం ప్రజలు, టిడిపి శ్రేణులు, పయ్యావుల అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు.

### ముగ్గురు ముగ్గురే..

తాజాగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్లో తొలిసారి అవకాశం పొందినప్పటికీ ఈ ముగ్గురు మంత్రులు ఎవరికి ఎవరు తీసుకోరు. మంత్రిగా పనిచేయునప్పటికీ పలు శాఖలపై పట్టున్న పయ్యావుల కేశవ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆయన వాక్చాతుర్యంతో వైరి పార్టీల నేతల నోళ్లకు తాళం వేయగల సమర్థుడు. అభివృద్ధి పట్ల ఎంతో చిత్తశుద్ధి కలిగిన నేత కేశవ్. ఇక ధర్మవరం నియోజకవర్గం నుంచి భారతీయ జనతా పార్టీ తరపున గెలిచిన సత్య కుమార్ కు జాతీయస్థాయిలో పరిచయాలు ఉన్నాయి. భారతీయ జనతా పార్టీ తరపున పలు రాష్ట్రాల ఎన్నికల్లో ఆయన వ్యూహ కర్తగా వ్యవహరించి బిజెపి విజయానికి బాటలు వేశారు. ఇక తొలిసారి పెనుగొండ నియోజకవర్గం నుంచి ఎన్నికైన సవిత తన తండ్రి లెగసీని కొనసాగిస్తూ.. రాజకీయాల్లో దీటైన మహిళ నేతగా ఎదుగుతూ వచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో సుదీర్ఘ కాలం పాటు అన్న క్యాంటీన్ కొనసాగించడంతో పాటు ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడంలో దీటైన నేతగా నిలిచారు. సామాజిక సమీకరణాలతో పాటు టిడిపి పట్ల విధేయత సవితమ్మను మంత్రిగా నిలబెట్టింది.

### పయ్యావుల ప్రస్థానం...



1994 ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు పిలుపుతో తొలిసారి పోటీ చేసిన పయ్యావుల కేశవ్ ఎమ్మెల్యేగా గెలిచారు. ఇప్పటి వరకు 1994, 2004, 2019, 2024 ఎన్నికల్లో మొత్తం నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందగా.. 1999, 2014 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. 2015-19 సమయంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా సేవలందిం చారు. తాను గెలిచిన ప్రతిసారి టిడిపి ప్రతిపక్షంలో ఉండడం.. ఓటమిపాలైన నేపథ్యంలో అధికారంలో ఉన్న కారణంగా సుదీర్ఘ అనుభవం.. సమర్థవంతమైన నాయకత్వం.. వాక్ చాతుర్యం.. పలు శాఖలపై అవగాహన పట్టు కలిగినా.. మంత్రిగా చేయలేకపో యారు. 2024 ఎన్నికల్లో అక్కడ మెజార్టీతో గెలవడంతో పాటు టిడిపి అధికారంలోకి రావడంతో పయ్యావుల కేశవ్ అమాత్య శేఖరుడిగా రాష్ట్ర ప్రజలతోపాటు అనంత ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించనున్నారు.

### సత్య కుమార్ రాజకీయ చాతుర్యం..

ధర్మవరం నియోజకవర్గం కూటమి అభ్యర్థిగా



ప్రకటించిన 40 రోజుల్లోనే సత్య కుమార్ తన రాజకీయ చాతుర్యంతో అత్యద్భుతాలను సృష్టించగలిగారు. ప్రొద్దుటూరుకు చెందిన సత్య కుమార్ మదనపల్లిలో కాలేజ్ రోజుల్లో ఏబీవీపీ నాయకుడుగా ప్రస్థానం మొదలుపెట్టారు. కొంతకాలం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడికి పర్సనల్ సెక్రటరీగా వ్యవహరించారు. 2018లో బీజేపీ జాతీయ కార్యదర్శిగా నియమితులైన సత్య బయటకు తక్కువ కన్పించినా దేశవ్యాప్త కీలక ఎన్నికల వ్యూహకర్తల్లో ఒకరిగా కమల నేతలకు సుపరిచితం. ప్రస్తుతం అండమాన్ నికోబార్ ఇన్ఛార్జ్, ఉత్తరప్రదేశ్ సహ ఇన్ఛార్జ్ గా ఉన్న ఈయన ధర్మవరం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటికీ భారతీయ జనతా పార్టీలో తనకున్న విశేష పట్టుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్యాబినెట్లో అవకాశాన్ని దక్కించుకోగలిగారు.

### సవిత పార్టీ విధేయతతకు పట్టం..

సంజీవరెడ్డి సవిత. పెనుగొండ నియోజకవర్గం నుంచి



తొలి సారి ఎన్నికైన ఈ మహిళ నేతకు రాష్ట్ర మంత్రిగా అవకాశం లభించడం పట్ల చాలామంది ఆశ్చర్యానికి గురవుతున్నారు. సవితమ్మ కుటుంబ నేపథ్యం గురించి తెలిస్తే ఆమెకు మంత్రి పదవి రావడం పెద్ద ఆశ్చర్యమేమి కాదనిపిస్తుంది. తన తండ్రి ఎస్. రామచంద్ర రెడ్డి కురుబ సామాజిక వర్గానికి చెందిన నాయకుడిగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి క్రియాశీలకంగా పనిచేస్తూ వచ్చారు. అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తర్వాత 9 శాఖలకు మంత్రిగా వ్యవహరించిన ఘనత సవితమ్మ తండ్రిదే. అప్పటినుండి ఇప్పటివరకు టిడిపి ఎన్ని అవరోధాలను ఎదుర్కొన్న సవితమ్మ మాత్రం పార్టీని వీడలేదు. ఆమెకు పార్టీ పట్ల ఉన్న విధేయత నేడు మంత్రి పదవిని కట్టబెట్టింది అనడంలో అతిశయోక్తి లేదు.

---



అక్రమంగా నిల్వ ఉంచిన మందుల గదిని తెరుస్తున్న సిబ్బంది

# గుట్టుచప్పుడు కాకుండా మార్చేశారు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్

ఎందుకీ నిర్లక్ష్యం అనే కథనం రోజుకో కొత్త మలుపు తిరుగుతోంది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వెనుక ఉన్న జిల్లా త్వరిత చికిత్స కేంద్రంలో ఉన్న మందులను గుట్టు చప్పుడు కాకుండా మరో ప్రాంతానికి సంబంధిత అధికారులు తరలించేశారు. సూర్య వరుస కథనాలతో స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బుధవారం ఉదయం జిల్లా త్వరిత చికిత్స కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె సంబంధిత అధికారులకు మెమోలను అందజేశారు. వీటిలో భాగంగా నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ పిఓ నారాయణస్వామి, ఫార్మసీ సూపర్వైజర్ రమాశంకర్, ఫైనాన్స్ అండ్ లాజిస్టిక్స్ కన్సల్టెంట్ ప్రేమ్ కు మెమోలను జారీ చేశామని ఆమె తెలిపారు. ఇదంతా బాగానే ఉంది... అసలు కథ ఇక్కడే మొదలవుతుంది...

సూర్యాలో మంగళవారం ఉదయం ప్రచురితమైన కథనంతో సంబంధిత అధికారులు జిల్లా ఉన్నతాధికారి అయిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కి ఎలాంటి సమాచారం అందించకుండా వాటిని మరోచోటికి బదలాయించేశారు. జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం అందించకుండా వాటిని మార్పు చేసిన సంగతి కూడా ఆమెకు తెలియనీయ కుండా ఎలాంటి అనుమానం రాకుండా మొత్తం వ్యవహారాన్ని చెక్కబెట్టారు. ఈ అంశానికి సంబంధించి బుధవారం మరో కథనం ప్రచురితం అవడంతో అసలు వ్యవహారం బయటికి వచ్చింది. దీంతో ఎవరికి అనుమానం రాకుండా జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ రేట్ బంగ్లాకు సమీపంలో ఉన్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బంగ్లాకు సమీపంలోని ఓ బిల్డింగ్లో దానిని భద్రపరి చారు. సాధారణంగా ఇలాంటి వ్యవహారం బయటికి వస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటిపై తగిన అంశాలతో కూడిన వివరణ అందించాల్సి ఉండగా అవేమి అందించకుండా కేవలం గుట్టుచప్పుడు కాకుండా ఈ వ్యవహారాన్ని నడిపించారు.

### సంబంధిత అధికారులకు మెమోలు అందించాం



ఈ అంశానికి సంబంధించి సంబంధిత సిబ్బంది అధికారులపై మెమోలు జారీ చేశాం. వారు అందించే నివేదికల ఆధారంగా ఉన్నతాధికారులకు నివేదికలను పంపిస్తాం. తనకు ఎలాంటి సమాచారం అందించకుండా గుట్టుచప్పుడు కాకుండా మొత్తం మందులను వేరే చోటికి మార్చడంపై కూడా అనుమానాలు ఉన్నాయి. ఈ వ్యవహారం కు సంబంధించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారులకు నివేదిస్తాం.

**డాక్టర్ ఈబి దేవి**
**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, అనంతపురం**





### డిఈఐసి లో మాయం డిఎంహెచ్ ఓ బంగ్లాలో ప్రత్యక్షం

అధికారుల నిర్లక్ష్యం ఎందుకీ నిర్లక్ష్యం కథనాలతో స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కు సంబంధించిన అధికార యంత్రాంగం జిల్లా త్వరిత చికిత్స కేంద్రం(డి ఈ ఐ సి)లో ఉన్న మందులను గుట్టుచప్పుడు కాకుండా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్వో) కి సంబంధించిన బంగ్లాలో ఎవరి కంటా పడకుండా వాటిని గుర్తుచేప్పుడు కాకుండా అక్కడికి మార్చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో ఉన్నతాధికారులకు నివేదికలు అందించకుండా ఎవరికి సమాచారం చెప్పకుండా వాటిని మార్చడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంలో సంబంధిత అధికారులు ఇంతటి తెగింపుగా వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మందులకు సంబంధించిన వాడకం గడువు ముగిసిన తరువాత కొన్ని మందులకు సంబంధించి ఇంకా గడువు ఉండగానే వాటిని ఆయా కేంద్రాలకు అందించకుండా వీరు ఇలా బంగ్లాలో దాచిపెట్టడంపై అనేక అనుమానం వ్యక్తం అవుతుంది. ఈ వ్యవహారంలో అనేకమంది ఉద్యోగుల చేతులు మారినట్లు తెలుస్తోంది.

### ఉన్నతాధికారికి తెలియకుండా బ్లాక్ మార్కెటుకు తరలించాలని ఉదశ్యమేనా?

ఉన్నతాధికారులకు కనీస సమాచారం అందించకుండా ఎవరికి అనుమానం రాకుండా జిల్లా కలెక్టర్ బంగ్లా సమీపంలో ఉన్న ఓ పురాతన బిల్డింగ్లో దానిని భద్రపరచడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వాటిని ఎవరి కంటా పడకుండా బ్లాక్ మార్కెట్కు తరలించాలని ఉదశంతోనే అక్కడ డంపు చేసి ఉంచారా అనే అనుమానాలను వారి సొంత విభాగానికి చెందిన అధికారులే ప్రశ్నిస్తున్నారు. లక్షలు విలువ చేసే మందులను నిరుపయోగంగా మార్చిన ఆ అధికారులను కేవలం మెమోలు అందించడం ద్వారా సమస్య పరిష్కారం అవుతుందా లేక ఇలాంటి నిర్లక్ష్యపు వ్యవహారాన్ని వ్యవహరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోకపోతే మరింత అద్వాన్నంగా పరిస్థితి చేయి దాటిపోయే అవకాశం ఉందని పెద్ద ఎత్తున సంబంధిత శాఖకు చెందిన ఉద్యోగులు తీవ్ర స్థాయిలో వారిపై మండిపడుతున్నారు.

### కొత్త డ్రామా

అక్రమంగా నిలువ ఉంచిన మందుల వ్యవహారం బయటికి రావడంతో ఒక్కసారిగా సంబంధిత అధికారులు కొత్త డ్రామాకు తెర లేపారు. వీటికి సంబంధించి పూర్తి ఆధారాలతో ఉన్నతాధికారులకు నివేదికలు అందించిన తరువాత వారు కొత్త డ్రామాకు తెర లేపారు. అసలు ఈ మందులు తమకు సంబంధం లేదని సత్యసాయి జిల్లాకు సంబంధించినవని వారు ప్లేటు ఫిరాయించారు. సత్య సాయి జిల్లాకు సంబంధించినవి అయితే వాటిని జిల్లా కేంద్రంలోని త్వరిత చికిత్స కేంద్రంలో ఎందుకు ఉంచారనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. వాటిని గుర్తు చప్పుడు కాకుండా మరో ప్రాంతానికి తరలించి ఇలా మొత్తం వ్యవహారాన్ని నడిపేయడంపె అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంలో మొత్తం బడా బాబుల సంగతి బయటపడుతుందనే ఉద్దేశంతోనే ఇలా కొత్త కొత్త డ్రామాలకు తెర లేపుతున్నారంటూ ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో ఉన్న ప్రతి ఒక్కరిని కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖకు చెందిన అధికారులే ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశానికి సంబంధించి అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్న నేపథ్యంలో వాటిని సమాధానం చెప్పలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో సంబంధిత అధికారులు మారారు. ఒక్కసారిగా లక్షల సంఖ్యలో పేద ప్రజలకు అందించాల్సిన మందులను ఎలాంటి నివేదికలు ఎంత నిర్లక్ష్యంతో అక్కడ ఉంచారో పూర్తిగా అర్థమవుతుంది. ఈ అంశానికి సంబంధించి మరిన్ని కథనాలను ప్రచురిస్తాం..

# మరమ్మతులకు నోచుకోని సంక్షేమ హాస్టళ్లు

**- ఐదేళ్లుగా అభివృద్ధి, మౌళిక సదుపాయాల కల్పనకు కూడా నిధులు లేవు**

**- నేటి నుంచే హాస్టళ్ల రీ ఓపెన్ - నూతన ప్రభుత్వమైనా హాస్టళ్ల నిర్వహణకు నిధులు విడుదల చేసేనా?**





అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : గత ఐదేళ్లుగా సంక్షేమ హాస్టళ్లకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణ నిధులు విడుదల చేయకపోవడంతో కనీస మరమ్మత్తులకు కూడా నోచుకోలేదు. దీంతో విద్యార్థులు కూడా ఉన్న వసతుల మధ్యనే చదువులు కొనసాగిస్తూ కాలం వెల్లదీస్తున్నారు. ఏ హాస్టల్లో చూసిన ఏదో ఒక సమస్య నెలకొంది. చిన్న చిన్న పనులకు వార్డెన్లే ఖర్చు పెట్టుకుని మరమ్మతులు చేయిస్తున్నారు. డబ్బు కొంచెం ఎక్కువ అయ్యే మరమ్మతులను చేయించడం తమ వల్ల కాదని ఆయా శాఖల అధికారులకు వార్డెన్లు తెలియజేస్తున్నారు. గత ఐదేళ్లుగా ఇలాంటి పరిస్థితులే నెలకొన్నాయి. 2022లో ప్రభుత్వ హాస్టళ్లలో నాడు-నేడు పనులకు ప్రతిపాదనలు పంపగా నిధులు విడుదల చేయకపోవడంతో మరమ్మతులకు నోచుకోలేదు. నూతన ప్రభుత్వమైనా సంక్షేమ హాస్టళ్లకు మరమ్మతులకు మెయింటెన్స్ నిధులు మంజూరు చేసి మౌళిక సదుపాయాల సమస్య లేకుండా పరిష్కరించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

జిల్లాలో పలు హాస్టళ్లలో నెలకొన్న సమస్యలు జిల్లా వ్యాప్తంగా ఎస్సీ సంక్షేమ హస్టళ్లు 56, బీసీ సంక్షేమ హాస్టళ్లు 57, గిరిజన సంక్షేమ హాస్టళ్లు 7 ఉన్నాయి. ఇందులో సొంత భవనాలు ఉన్న ఆయా శాఖల హాస్టళ్లకు ప్రభుత్వమే నిధులు విడుదల చేసి మరమ్మతులు చేయించాల్సి ఉంటుంది. అద్దె భవనాలు, అపార్ట్మెంట్ల్లో ఉన్న హాస్టళ్లకు ఆ భవనాల ఓనర్లే మరమ్మతులు చేయించాలి. అయితే గత ఐదేళ్లుగా సొంత భవనాల ఉన్న హాస్టళ్ల మరమ్మతులకు, అభివృద్ది పనులకు నిధులు విడుదల చేయలేదు. ఉదాహరణకు జిల్లా కేంద్రంలోనే స్థానిక గిల్డ్ ఆఫ్ సర్వీస్ స్కూల్ పక్కన ఉన్న ఎస్సీ,బీసీ బాలికల హాస్టల్ సముదాయంకు ప్రధాన ప్రహారిగోడ కూలిపోయి దాదాపు సంవత్సరం పైగా గడుస్తుంది. ఈ ప్రహారిగోడకు అడ్డుగా బండలు, ఇనుప నేమ్ బోర్డు అడ్డుగా వేశారు. బాలికల భద్రత దృష్ట్యా వెంటనే ఇక్కడ మరమ్మత్తులు చేయించాలి. కాని నిధులు లేక అలాగే వదిలేశారు. శెట్టూరు మండలంలోని ఎస్సీ హాస్టల్ ప్రహారి గోడ నిర్మాణం లేకపోవడంతో రాత్రి వేళ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు కురిసినప్పుడు రాయదుర్గం, కూడేరు ఎస్సీ హాస్టళ్లకు కొన్ని గదులకు లీకేజలు పడటంతో వర్షపు నీరు కారుతుందని ఆయా వసతి గృహాల వార్డెన్లు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆత్మకూరు మండలంలోని బీసీ బాలుర హాస్టళ్లలో ఉన్న మరుగుదొడ్లు నిరుపయోగంగా మారడంతో విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకోవడానికి బయకు వెళ్లేవారు. ఇక్కడ సమస్య తీవ్రంగా ఉండటంతో జిల్లా బీసీ సంక్షేమ శాఖ డి.డి చొరవ తీసుకుని ఇటివల నిధులు చేసి మరుగుదొడ్లు మరమ్మతులు చేయించి హస్టళ్ల రీ ఓపెన్ అయ్యే రోజుకు వినియోగంలోకి తీసుకువస్తున్నట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు. ఇదే హాస్టల్లో పలు చోట్ల గదులకు పెచ్చులు ఊడిపోయి కిందకు పడుతున్నాయి. నగరంలోని రుద్రంపేటలో ఉన్న ఎస్టీ హస్టల్లో ఉన్న మరుగుదొడ్లకు డోర్లు ఊడిపోవడంతో మరమ్మతులు చేయక నిరుపయోగంగా మారాయి. ఈ హాస్టల్లో కేవలం రెండు మరుగుదొడ్లు మాత్రం వినియోగంలో ఉన్నాయి. జిల్లాలో వీటితో పాటు మరిన్ని ఎస్సీ,ఎస్టీ,బీసీ సంక్షేమ హాస్టళ్లల్లో మౌళిక సదుపాయాల సమస్యలు నెలకొన్నాయి.

**నేటి నుంచే హాస్టళ్ల రీ ఓపెన్**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లు నేటి నుండి రీ ఓపెన్ కానున్నాయి. విద్యార్థులను పండగ వాతావరణంలో హాస్టళ్లకు ఆహ్వానించాలని ఇప్పటికే ఆయా శాఖల అధికారులు వార్డెన్లు, సిబ్బందితో సమావేశం నిర్వహించి సూచించారు. హస్టల్స్ పరిసరాలను, గదులను శుభ్రం చేయించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సదుపాయాలు కల్పించాలని అధికారులు ఆదేశాలు ఇచ్చారు. అయితే గత ఐదేళ్లుగా అభివృద్ధి, మరమ్మతులకు నోచు కోని సంక్షేమ హాస్టళ్లు, నూతన ప్రభుత్వం లోనైనా నిర్వహణ నిధులు మంజూరు చేసి సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధి, మౌళిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తుందా లేదా అన్నది వేచి చూడాలి.

## ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న శింగనమల టిడిపి నాయకులు



శింగనమల,మేజర్ న్యూస్ :ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమంనకు శింగనమల నియోజకవర్గ టిడిపి నాయకులు వేలాది మంది పాల్గొనడం జరిగింది.ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో గన్నవరం సమీపాన కీసరపల్లి గ్రామంలో జరిగే భారీ బహిరంగ సభకు అనంతపురం తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణ మూర్తి ,మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ మాసుల చంద్రమోహన్ ,టీఎన్టీయూసి జిల్లా ఉపాధ్యక్షులు వడ్డే నాగభూషణ,జిల్లా బీసీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి కొయ్యగూర పెద్దన్న,యల్లనూరు మండల పార్టీ కన్వీనర్ రామాంజనేయులు,బండమీదపల్లి చెన్నయ్య, ప్రతాప్ , జయరామ్ ,వేణు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకులాల్లో గెస్ట్, పార్ట్టైమ్ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకు 15న డెమో

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురము జిల్లా వ్యాప్తంగా ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు డెమో ద్వారా తాత్కాలిక ప్రాతిపదికన గెస్ట్,పార్ట్టైమ్ ఉపాధ్యాయులను భర్తీ చేయనున్నట్లు ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి ఏ. మురళీకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని తిమ్మాపురం బాలికల పాఠశాలలో టిజీటి ఫిజికల్ సైన్స్, టీజీటి మ్యాథ్స్, ఫిజికల్ డైరెక్టర్(పీడీ), ఉరవకొండ బాలికల పాఠశాలలో జెఎల్ మ్యాథ్స్, జెఎల్ సివిక్స్, ఫిజికల్ డైరెక్టర్ (పీడీ), కొర్రపాడు బాలికల పాఠశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ (పీఈటీ), మలుగూరు బాలుర పాఠశాలలో జెఎల్ ఇంగ్లీష్, ఫిజికల్ డైరెక్టర్ (పీడీ), కాలసముద్రం బాలుర పాఠశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ (పీఈటీ) ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఈనెల 15న కురుగుంట గురుకుల పాఠశాలలో డెమో జరుగుతుందని, హాజరయ్యే వారు ( డిగ్రీ, జీపీ, టీఈటి, బీపీఈడి) ఓర్జినల్ సర్టిఫికెట్స్తో ఉదయం 10 గంటలకు ఈనెల 15న కురుగుంట గురుకుల పాఠశాలలో హాజరు కావాలని తెలిపారు. బాలికల పాఠశాలలో మహిళలకు, బాలుర పాఠశాలలో పురుషులకు మాత్రమే పోస్టుల భర్తీ చేయనున్నట్లు మురళీకృష్ణ తెలిపారు.

## పదవీ విరమణ పొందిన హెూంగార్డుకు ఘనంగా సన్మానం




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నాలుగు దశాబ్దాలు పైబడి జిల్లా పోలీసు శాఖకు సేవలందించి పదవీ విరమణ పొందిన హెూం గార్డు ఎస్ ఎ రహిమాన్ ( హెచ్ జి నంబర్ 94 )ను ఘనంగా సన్మానించారు. జిల్లా ఎస్పీ గౌతమిసాలి హెూంగార్డు దంపతులకు తన ఛేంబర్లో పూలమాల వేసి...శాలువ కప్పి సత్కరించారు. 1983 సంవత్సరంలో హెూంగార్డుగా చేరి మంచి సేవలు అందించిందని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు డీఎస్పీ మునిరాజ, ఆర్ ఐ మధు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారాన్ని స్క్రీన్ ద్వారా వీక్షి ప్రజలు..

కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు నాలుగో సారి ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని ప్రజలందరూ విక్షిం చాల న్న సంకల్పంతో టిడిపి, బిజెపి, జనసేన నాయ కులు పట్టణం లోని అంబేద్కర్ కూడ లి ప్రాంతంలో ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేశా రు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేస్తుంటే పట్టణ వాసులు ఈల లు, చప్పట్లతో తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. సందర్భంగా నే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి కదిరి ఎమ్మెల్యే కందికుంట ఎందుకు ప్రసాద్ కి పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేశారు. క్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, మాజీ కౌన్సి లర్ కటిక ఖాదర్ బాషా, శేషు, కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



## కదిరి డిఎస్పీచే అంతర్జాతీయ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి రెడ్స్ సంస్థ, ఆంధ్రప్రదేశ్ ప్రో చైల్డ్ రైట్స్ అడ్వాకసి ఫౌండే షన్ వారి సహకారం తో రూపొందించిన పోస్టర్ ను కదిరి డిఎస్పి శ్రీ లత మేడం చేతుల మీదుగా ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మేడం గారు మాట్లాడు తూ చదువు కోవాల్సిన వయసులో బాలలతో పనిచేయిం చడం నేరం, ఎవరైనా అలా పని చేయిస్తే వారి పైన చెర్యలు తీసుకుం టామని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించు కోవాల న్నారు. పిల్లలు విద్యావంతులు ఐతేనే వారి భవిష్యత్ బాగుం టుందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్స్ సిబ్బంది ఎల్లప్ప, శారద, మీనా కుమారి, శేషాద్రి, అనిత,రమ్య పాల్గొన్నారు.

## చంద్రబాబు ప్రమాణ స్వీకార మహెూత్సవ సందర్భంగా విందు

హిందూపురం మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు అదేవిధంగా నందమూరి బాలకృష్ణ శాసన సభ్యులుగా బుధవారం నాడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మోతుకపల్లిలో చంద్రమోహన్ యాదవ్ ఆధ్వర్యంలో విందు ఏర్పాటుచేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ అనీల్ కుమార్, డి. ఈ. రమేష్, రామిరెడ్డి, గారు క్రిష్టప్ప, కన్నా, గోపాల్, మిథున్, చలపతి, మోతుకప ల్లి గ్రామ ప్రజలు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ధర్మవరం ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటా..

**- మంత్రి సత్యకుమార్ యాదవ్**



ధర్మవరం మేజర్ న్యూస్ : తనను మంత్రిస్థాయి వరకు తీసుకువచ్చిన ధర్మవరం నియోజకవర్గ ప్రజలు ఆదరాబా బిమానులను వెలకట్టలేనివని వారందరికి రుణపడి ఉంటానని రాష్ట్ర మంత్రిసత్యకుమార్యాదవ్ ట్విట్టర్ లో టిట్ చేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన తొలి సారే రాష్ట్ర మంత్రిగా అవకాశం కల్పించిన ప్రదాని నరేంద్రమోది, కేంద్రహెూంమంత్రిఅమిత్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆయన దన్యవాదాలు తెలిపారు. బీజేపీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ఎప్పుడు గుర్తింపు లబిస్తుందన్న డానికి తనలాం టివారే నిదర్శనమనిఆయన పేర్కొన్నారు. నాపై నమ్మకం ఉంచి అతితక్కువ కాలం లోనే అఖండ విజయానికి కారకులైన ధర్మవరం ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటానని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా బీజేపీ నాయకత్వం నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా ప్రజల సహకారంతో గెలిచానని ఆయన పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో తనకున్న పరిచయాలన్నీ సద్వినియోగం చేసుకుని ధర్మవరం నియోజకవర్గానికే కాకుండా ఉమ్మడి అనంత జిల్లాలో ప్రజలకు అండగా ఉంటానని ఆయన ట్విట్ చేశారు.

# సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ప్రత్యేక స్క్రీన్ ఏర్పాటు

## - భారీగా తరలివచ్చి తిలకించిన టీడీపీశ్రేణులు, ప్రజలు - అంబరాన్ని అంటిన సంబరాలు



ధర్మవరం మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబు నాయుడు తోపాటు మంత్రివర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని తిలకించడానికి బుధవారం ప్రత్యేక స్క్రీన్లు ఏర్పాటుచేశారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక స్క్రీన్ ద్వారా బుధవారం 11.27గంటలకు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, సత్యకుమార్ యాదవ్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారాన్ని తిలకించడానికి బారీ ఎత్తున టీడీపీ శ్రేణులు, ప్రజలుతరలివచ్చారు. ఉదయం నుంచి క్రీడామైదానమంతా పసుపు మయంగా మారింది. ఎన్టీఆర్ ఫ్యాన్స్ రాష్ట్ర కన్వీనర్ ఎల్.నరేంద్రచౌదరి, గోనుగుంట్ల విజయ్ కుమార్, కమతం కాటమయ్య, పరిచే సుధాకర్, భీమినేని ప్రసాద్ నాయుడు ఆద్వర్యంలో టీడీపీ శ్రేణులు బైకు ర్యాలీనిర్వహిస్తూ క్రీడామైదానికి చేరుకున్నారు. చంద్రబాబు నాయుడు సీఎంగా, సత్యకుమార్ యాదవ్ రాష్ట్రమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో కేరింతలు వేస్తూ బాణా సంచాలు కాల్చుతూ చేసిన సంబరాలు అంబరాన్ని అంటాయి. వేలాదిమంది తరలి రావడంతో అందుకు తగ్గట్టుగా ఎన్డీఏ కూటమి సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విందు భోజన సౌకర్యం కూడా కల్పించి, కూల్ డ్రింక్స్ కూడా అందజేశారు. సీఎంగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన ఏర్పాట్లను ఆర్డీఓ వెంకటశివరామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాంకుమార్ పర్యవేక్షించారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా వన్ టౌన్ సీఐ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ మద్దిలేటి, మండల కన్వీనర్ లక్ష్మన్న నాగూర్ హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్, గొట్లూర్ శ్రీనివాసులు, డాక్టర్ దలవాయి కుల్లాయప్ప,పోలంకి హరి, బొట్టు కిష్ట, చీమల రామాంజి, వరదరాజులు, చింతపులుసు పెద్దన్న, అంబటి సనత్ బిబి, మహేశ్వరి, స్వర్ణకుమారి , పోతుకుంట సునంద , పోతుకుంట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ప్రమాణ స్వీకారం.. ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం

## - రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చే పాలకవర్గం - టిడిపి నాయకులు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: నాలుగవసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయు డు, రాష్ట్ర మంత్రిగా సత్య కుమార్ యాదవ్ పదవి స్వీకారోత్సవ సందర్భంగా బుధ వారం స్థానిక బస్సు షెల్టర్ వద్ద కూటమి నాయకులు భారీ ఎత్తున సంబ రాలు నిర్వ హించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహిం చారు. మండల టిడిపి, బిజెపి, జనసేన, నాయకులు పార్టీ జెండాలను చేతపట్టి డీజే ఏర్పాటు చేసి నినాదాలు చేస్తూ పుర వీధులలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం తెలుగు దేశం పార్టీ వ్యవస్థా పకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నంద మూరి తారక రామా రావు విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ మైనార్టీ సీనియర్ నాయకులు అమిర్ భాష మాట్లాడుతూ నేడు నిర్వహించిన పాలకవర్గ ప్రమాణ స్వీకారం పలు ప్రత్యేక తలను సంతరిం చుకుందన్నారు. రాష్ట్ర చరిత్రలోనే ప్రధమంగా అత్యధిక స్థానాలలో కూటమి పక్షాలు గెలవ డం, రాష్ట్ర చరిత్రలో ఎవరికి దక్కని, అందు కోలేని స్థాయిలో చంద్ర బాబు నాయుడు నాల్గ వసారి రాష్ట్ర ముఖ్య మంత్రిగా పదవీ స్వీకా రం చేపట్టడం, ప్రత్యక్ష రాజకీయ అరంగేట్రంలో కేవలం 45 రోజుల వ్యవధిలో శాసనసభ్యునిగా, రాష్ట్ర మంత్రిగా సత్య కుమార్ యాదవ్ పదవీ బాధ్యతలు స్వీకరిం చడం, ప్రప్రథ మంగా పయ్యావుల కేశవ్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం, మొదటి ప్రయత్నంలోని సబిత రాష్ట్ర మంత్రి గా పదవీ బాధ్యతలు చేపట్టడం, జనసేన కూటమి తనకు కేటాయించిన అన్ని స్థానాల లో విజయం సాధించడం, బిజెపి అత్యధిక స్థానాలలో గెలవడం జరిగిందన్నారు. సామాజిక న్యాయం పాటిస్తూ జిల్లాలో అగ్రవర్ణాల వారికి ఒక మంత్రి పదవి, బీసీలకు రెండు మంత్ర పదవులు అందిం చడం జరిగిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమానికి పాటుపడే వారిని, అనుభవ జ్ఞులను, కార్య దక్షత కలిగిన వారికి మంత్రి పదవులు అందివ్వడం జరిగిందన్నారు. రాను న్న ఐదు సంవత్సరాల లో రాష్ట్రం ఒక చిత్రం మారిపోతుంది అన డానికి నిదర్శనంగా ఇది నిలుస్తోందన్నారు.ఈ కార్యక్రమం లో గడ్డం ఓబిరెడ్డి, వినోద్ బాబు, చరణ్, జనసేన చంద్ర, బాబి, ఉత్తమ నాయుడు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి సవితమ్మకు శుభాకాంక్షలు తెలిపిన గోరంట్ల తెలుగుదేశం నాయకులు

గోరంట్ల, మేజర్ న్యూస్ : రాష్ట్ర మంత్రి సవితమ్మ పలువురు తెలుగుదేశం నాయకులు శుభాకాంక్షలు తెలిపాలు. ఇటీవల సర్వతికా ఎన్నికలలో పెనుకొండ యమ్ ల్ ఏ గా ఘన విజయం సాధించడం జరిగింది. ఆమె ప్రమాణ స్వీకరానికి పెద్ద ఎత్తున వాహనాలలో విజయవాడ కు తరలి వెళ్లడం జరిగింది. అధిష్టానం ఆమెకు మంత్రి పదవిని ప్రకటనతో ఆమెను కలసి పుష్ప గుచలు ఇచ్చిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా సవితమ్మ మంత్రి పదవి కేటాయించినందుకు తెలుగుదేశం అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కు లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అశ్వార్థ రెడ్డి, బాలకృష్ణ చౌదరి ఉత్తమ రెడ్డి, కన్వీనర్ సోముశేఖర్, బెల్లల చెరువు చంద్ర, మనోహర్, నరేష్, నీదిమామిడి నరసింహ మూర్తి, హరీష్ రెడ్డి, బొబ్బిలి రామ్ మోహన్, వేణు, జయరాం, సోము ఇతరులు పాల్గొన్నారు.



## అభివృద్ధిని సాధిద్దాం ప్రజల మన్ననలు పొందుదాం - మంత్రి సవితమ్మ

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవం మంత్రివర్గంలో పెనుకొండ సవితమ్మ రాష్ట్ర మంత్రిగా చోటు దక్కడం ఎంతో ఆనందదాయకం, పెనుకొండ నియోజకవర్గం ప్రజలు కు శుభ పరిణామణి నియోజకవర్గాన్ని తోపాటు రాష్ట్ర అభివృద్ధిని సాధిద్దాం ప్రజలలో మన్ననలు పొందుదాం అని నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రి సవితమ్మ తెలియజేసినట్లు మండల నాయకులు తెలియజేశారు. నాయకులు కలిసి ఆమెకు పుష్ప గుచ్చం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ సింగల్ విండ్ అధ్యక్షులు డివి ఆంజనేయులు, మాజీ జెడ్పిటిసి వెంకట రాముడు, మాగే చెరు సర్పంచ్ నరసింహులు, బాబయ్య, వడ్డే శివప్ప తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





## చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం సందర్భంగా లేపాక్షిలో సంబరాలు

లేపాక్షి మేజర్ న్యూస్:- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా బుధవారం నాడు లేపాక్షి గ్రామంలో కని విని ఎరుగని రీతిలో వెంకటాపురం, సోమిరెడ్డిపల్లి, గొంగటిపల్లి, పాత లేపాక్షి గ్రామాల నుండి తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి కీర్తిశేషులు ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి అదేవిధంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి కన్నుల పండుగగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా లేపాక్షి మాజీ సర్పంచ్ కీర్తిశేషులు అంజనప్ప కుటుంబ సభ్యులు వచ్చిన వారందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన ,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొని ప్రమాణస్వీకారం చేయుచున్న కూటమి నాయకులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సవితమ్మకు మంత్రి పదవి రావడంతో టిడిపి శ్రేణులు సంబరాలు



రొద్దం, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పెనుగొండ నియోజకవర్గ ఎమ్మెల్యే సవితమ్మకు మంత్రివర్గంలో స్థానం కల్పించినందుకు రొద్దం మండల నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. అధినేతకు ధన్యవాదాలు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో సవితమ్మకు మంత్రి పదవి రావడంతో తెలుగు తమ్ముళ్లు సంబరాలు జరుపుకున్నారు. పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి స్వీట్లు పంచిపెట్టారు. హిందూపురం పార్లమెంట్ సభ్యునిగా అత్యధిక మెజారిటీతో గెలుపొందిన బి కే పార్థసారథికి సవితమ్మకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి చంద్రశేఖర్ దాసరి కనుమప్ప, చంద్రన్న, చెన్నకేశవులు, చంద్రమోహన్, చెన్నయ్య, చల్లా బాబు, గుడిసి హనుమంతు, కిష్ట బలిజ నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## గోరంట్లలో అంబరాన్నంటిన సంబరాలు

### - మైనార్టీ యువ నాయకుడు ఉమర్ ఖాన్ ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు

### - మంత్రి గా సవిత ప్రమాణ స్వీకారం సందర్భంగా కేక్ కటింగ్, సంబరాలు

గోరంట్ల, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మరియు పెనుగొండ నియోజకవర్గ ఎమ్మెల్యే సవితమ్మ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న నేపథ్యంలో గోరంట్ల పట్టణంలోని బస్టాండ్ వద్ద మండల తెలుగుదేశం పార్టీ మైనార్టీ యువ నాయకుడు ఉమర్ ఖాన్ ఆధ్వర్యంలో బస్టాండ్ సర్కిల్ నందు ప్రమాణ స్వీకార కార్యక్రమాలు ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజలు వీక్షించేలా పెద్ద ఎత్తున ఏర్పాట్లు నిర్వహించారు. సమాజ సేవకుడు టిడిపి ముస్లిం యువ నేత ఉమర్ ఆధ్వర్యంలో ఎల్ఈడి స్క్రీన్ లతోపాటు డీజే సౌండ్ తో నిర్వహించిన ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు పట్టణ వాసులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలకు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాజీ ఎంపీటీసీ నిమ్మల యువ శేఖర్ ముఖ్య అతిధి గా హాజరయ్యారు. అలాగే ఈ కార్యక్రమాల్లో టిడిపి పార్లమెంట్ కార్యదర్శి కొత్తపల్లి దేవా నరసింహులు, పార్లమెంట్ మైనార్టీ సెల్ కార్యదర్శి అజ్మతుల్లా, మల్లాపల్లి ఫిరోజ్ బాషా, జనసేన మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, నియోజకవర్గ నాయకులు వెంకటేష్, బిజెపి నాయకురాలు రామా పావని రాయల్, వృషభ దేవుడు, చాంద్ బాషా, జబీవుల్లా, అమనుల్లా, మహబూబ్ బాషా, రఫీక్, ఎస్ వి. నారాయణ, తిప్పరాసు పల్లి రాజా, టైలర్ లక్ష్మీ నరసింహాలు తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే సవితమ్మ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా తయారుచేసిన కేకును ఉమర్ ఖాన్ పార్టీ పెద్దల సమక్షంలో కట్ చేసి వేడుకలు నిర్వహించారు. చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారంతో పాటు పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం సందర్భంగా వీక్షకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమాలకు పెద్ద ఎత్తున పట్టణ ప్రజలతోపాటు మండల వ్యాప్తంగా పార్టీ శ్రేణులు స్థానికులు ప్రజలు హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# తెలుగు తమ్ముళ్ల సంబరాలు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు నాలుగవసారి ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా, మండల కేంద్రంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకు న్నారు. ఈ సందర్భంగానే కేకు కోసి కార్యకర్తలకు, నాయకులకు పంచిపెట్టారు. అదే విధంగా కూటమి తరపున గెలిచిన తమ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, అలాగే నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి అభినందనలు తెలిపారు. తమ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కావడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి జరిగి ప్రజలు సంతోషాలతో ఉండాలని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పిట్ట ఓబులరెడ్డి, కన్వీనర్ జయచంద్ర, నాయ కులు, తుమ్మల మహ బూబ్ బాషా, జయన్న, టైలర్ నిజాం వలి శివ శంకర్ రెడ్డి,, జౌ లి బాబా, రామాంజనే యులు, అబ్బులు, ఎల్లప్ప, తో పాటు పలువురు నాయ కులు, కార్యకర్తలు ఉన్నారు.

# కొత్త బావి గంగమ్మ గుడిలో దొంగతనం



నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ మేజర్ పంచాయతీ పరిధి లోని పొరకల నాగ రాజు వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన కొత్త బావి గంగ మ్మ గుడిలోని హుండీ ని గుర్తుతెలి యని వ్యక్తులు మంగళవారం రాత్రి అపహ రించుకు పోయినట్లు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై రమేష్ కు ఫిర్యా దు చేసినట్లు నాగ రాజు తెలిపారు. రెండు సంవత్సరాలుగా హుండీని అమ్మవారి దేవాలయంలో ఏర్పా టు చేయడం జరిగిం దని తెలిపారు. దోపి డీకి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి అమ్మ వారి నగదు అపహరిం చిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాం డ్ చేశారు. అదే విధం గా ఆ సమీపంలోనే పటాన్ మహమ్మద్ రఫీ తోటలో ఏర్పాటుచేసిన మోటారు, స్టార్టర్లు, కేబుల్ వైరు విద్యుత్ పరికరాలను దొంగలు ఎత్తుకెళ్లినట్లు ఆయన కూడా పోలీసులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. 15 హార్స్ పవర్ విద్యుత్ మోటా ర్ 200 మీటర్ల కేబుల్ వైరు స్టార్టర్ పైపులు ఇతర విద్యుత్ సామాగ్రి దొంగలు ఎత్తు కెళ్లినట్లు బాధిత రైతు వాపోయారు. సుమా రు వీటి విలువ లక్ష రూపాయలు పై పడే ఉంటుందన్న దొంగత నాలకు పాల్పడుతున్న వారిని వెంటనే గుర్తించి రైతుకు న్యాయం చేయాలని ఆయన కోరారు. అంతేకా కుండా తోటలో పని చేసేందుకు బుధవారం కూలీలు రావడంతో పైపులు విద్యుత్ మోటర్లు చోరీకి గురి అయిన విషయం తెలుసుకున్నట్లు తెలిపారు. కేసులు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# ఎర్రదొడ్డి గంగమ్మ తల్లికి మొక్కు తీర్చుకున్న టిడిపి నాయకులు

కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టాలని, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు కదిరి ఎమ్మెల్యేగా కందికుంట వెంకట ప్రసాద్ గెలవాలని టిడిపి నాయకులు ఎర్రదొడ్డి గంగమ్మ అమ్మవారిని మొక్క కొన్నారు. ఈ మేరకు వారి కోరిక నెరవేరడంతో బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు గంగమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించి 101 టెంకాయలు కొట్టి తమ మొక్కుబడి చెల్లించు కున్నారు. కోరిన కోరికలు తీర్చి న గంగమ్మ తల్లి ప్రజలను సైతం చల్లగా చూడా లని, చంద్రబాబు నాయుడు ముఖ్యమం త్రిగా సువర్ణ పాలన అందిస్తారని కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శంకర్ రెడ్డి శ్రీనివాసులు, శంకర, గంగాధర్, నరసిం హారెడ్డి, శ్రావణ్ ,ఈశ్వర్ నాయక్, రామా కృష్ణ నాయక్, కర్ణాకర్, చంద్ర, రమేష్, కూటమి నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.



# టిడిపి, జనసేన నాయకుల సంబరాలు



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : 5 సంవత్సరాల రాక్షస పాలనకు చరమగీతం గీతం పాడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు కూటమి సభ్యుల ను గెలిపించి ఒక చారిత్రాత్మక రీతిలో 164 స్థానాల్లో తీర్పు అందిం చారు. బుధవారం నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర నోకియా ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు నాయు డు, ఉపముఖ్య మంత్రి గా పవన్ కళ్యాణ్, మంత్రులు ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా వీరికి కదిరి జన సేన పార్టీ తరపున హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వ హించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలు సంక్షే మంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కూడా పట్టం కడుతూ గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయా లకు స్వస్తి పలికి జనసేన , తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీల కూటమికే గెలుపుకట్టబెట్టారు. వీరి నిర్ణయాన్ని గౌరవిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ది పథంలో నడిపిస్తారని ఆశిస్తు న్నాము. కదిరి నియో జక వర్గ శాసన సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్న కందికుంట వెంకట ప్రసాద్కి జనసేన పార్టీ నాయకులు, కార్య కర్తలు తరపున అభినందనలు తెలియజేస్తున్నామని జనసేనపార్టీ ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు లక్ష్మణ కుటాల తెలి పారు. ఈ కార్య క్రమంలో కదిరి నియో జకవర్గ ఐటి వింగ్ కోఆర్డినేటర్ పొరకల రాజేంద్ర ప్రసాద్ , కార్య దర్శి ఇనోద్దిన్ , చక్రధర్ బాబు, అజయ్ , ఇర్ఫా న్, అక్బర్, నరేష్ , గణేష్ ,రూపేష్ , కలాం, చక్రి,తదితర జనసేన పార్టీ కార్యకర్తలు,తె లుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవ్యాంధ్ర నిర్మాత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం

## – ఎన్టీఆర్ కాస్యా విగ్రహానికి పాలాభిషేకం.. కేక్ కట్ చేసి తమ్ముళ్ల సంబరాలు..



నల్లమాడ, మేజర్ న్యూస్ : నవ్యాంధ్ర నిర్మాత ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా నల్లమాడలో ఎంపీడీవో కార్యా లయ ఆవరణంలో బుధవారం నందమూ రి తారక రామారావు కాస్యా విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు . అనంతరం టిడిపి నాయకులు డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు స్వాతి క్లినిక్ నందు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకు న్నారు. డాక్టర్ బుట్టి నాగభూషణ నాయు డు మాట్లాడుతూ నవ్యాంధ్ర నిర్మాత నారా చంద్రబాబు నాయుడు 4వసారి ముఖ్యమంత్రి గా చేసిన ప్రమాణ స్వీకార శుభ సందర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా నెరవేరు స్తారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకుఎంతో ఉప యోగపడతాయన్నారు. రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు సామాన్యు లకు అందే విధంగా చర్యలు చేపడతార న్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ పట్ల ప్రజలు విరక్తి చెంది 164 మంది ఎమ్మెల్యేలను గెలిపిం చారన్నారు. ప్రజల రుణం తీర్చుకు నేందుకు మంచి అవ కాశం కల్పించడం తో పాటు సీఏం నారా చంద్రబాబు నాయు డు, మంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి పార్టీ సారథ్యంలో ప్రజలకు మంచి సుపరిపాలన అందించనున్నట్లు పేర్కొన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు ఆద ర్శంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు పరిపాలన అందించి జవాబు దారితనంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంపంగి గంగరాజు, పెద్దప్పయ్య నాయుడు, ఎం. రవి కుమార్, కె బి మంజు నాథ్ రెడ్డి, డి. హను మంత రెడ్డి, ఎం. నర సింహులు, గడ్డం తేజేశ్వర్ రాయల్,కే. నరసింహులు, పాపారా యుడు, సేవే నాయక్, షేక్షావలి, పి శ్రీనివాసు లు, డి.తిరుమలరెడ్డి, వై మోపిరెడ్డి, ధనుం జయ, తదితర నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సత్య కుమార్ యాదవ్‌కు మంత్రి పదవి దక్కడంతో పుట్టపర్తిలో సంబరాలు



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : ఎన్డీఏ కూటమి ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ కి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కడంతో పుట్టపర్తి బీజేపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. పుట్టపర్తి పట్టణంలో బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున సమాధి రోడ్డు నందు బాణసంచా కాల్చి ఆనందంగా నృత్యాలు చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్య కుమార్ యాదవ్ పై నమ్మకంతో ధర్మవరం ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారని చెప్పారు. ఆయన పనితీరుపై విశ్వాసంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , సత్య కుమార్ యాదవ్ కి మంత్రి పదవి ఇవ్వడం సంతోషకరమన్నారు. సత్య కుమార్ యాదవ్ ధర్మవరం నియోజకవర్గాన్ని, జిల్లాను తప్పకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని, శ్రీ సత్యసాయి జిల్లా ను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన జిల్లాగా తీర్చిదిద్దుతారని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కల్లుగీత కార్మికుల కన్వీనర్ హరికృష్ణ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి రాజారెడ్డి, జిల్లా మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్ , జిల్లా కోశాధికారి సురేంద్ర బాబు, జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ బాలగంగాధర్, పట్టణ అధ్యక్షుడు సోకే రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి నారాయణ, సతీష్ నాయక్, తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకుల సంబరాలు



తనకల్లు, మేజర్ న్యూస్ : నారా చంద్రబాబు నా యుడు రాష్ట్ర ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా బుధ వారం మండల కేంద్రం లోని స్థానిక అంబేద్కర్ కూడలిలో భారీగా బాణాసంచి పేల్చి సంబరాలు జరుపు కున్నారు. అదేవిధంగా ఉస్తినిపల్లిలో మైనార్టీ నాయకులు రెడ్డి ఖాన్ ఆధ్వర్యంలో బాణా సంచి పేల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల మహిళా అధ్యక్షురాలు తోట సరోజమ్మ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు అలాగే చంద్రబాబు క్యాబినెట్లు మంత్రిగా ప్రమాణం స్వీకారం చేస్తున్న మంత్రులకు, కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ కు శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రెడ్డప్ప రెడ్డి, మైనార్టీ నాయకులు మా భాష, దస్తగిరి, ఫకీర్ సాబ్, మాజీ ఎంపీటీసీ బాలప్ప రామన్న, శంకర, శ్రీనివాసులు, రెడ్డప్ప, బాలకృష్ణ వి. రమణ, నాగభూషణ, నాగేష్ బాబు, కర్రీ సత్యం, పేపర్ మా భాష, బాబు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు ఘన సన్మానం




ధర్మవరం మేజర్ న్యూస్ : రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఘనంగా సన్మానించింది. మంత్రి వర్గ సమావేశం ముగిసిన అనంతరం విజయవాడలోని బిజెపి రాష్ట్ర పదాదికారుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన బిజెపి జాతీయ కార్యదర్శి, ధర్మవరం ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి వై సత్యకుమార్‌కు రాష్ట్ర కార్యాలయం లో ఘన స్వాగతం పలికారు. అనంతరం బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి అద్యక్షతన జరిగిన సమావేశంలో ఘనం గా సన్మానించారు. బిజెపి ఎమ్మెల్యే లు సైతం సత్య కుమార్ ను శాలువా లతో సత్కరించారు. ఈసందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి సత్య కుమార్ పార్టీ కి చేసిన సేవలు ప్రస్తావించారు.

సత్య కుమార్ చదువుకునేటప్పుడే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కార్యకర్త గా సంఘ పరివార్ క్షేత్రాల ద్వారా కార్యక్షేత్రం లో ఆయన అనేక కార్యక్రమాలు నిర్వహించారని ఆమె కొనియాడారు. అనంతరం బిజెపి బలోపేతం కోసం వివిధ రాష్ట్రాల ఇన్చార్జిలుగా వివరించడంతోపాటు జాతీయ కార్యదర్శి స్థాయికి ఎదిగారన్నారు. దశాబ్దాల కాలం గా సత్య కాలం పేరుతో అనేక రచనలు సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి ఉపకరించాయని సభలో బిజెపి నేతలు ప్రస్తుతించారు. బిజెపి తరపున గెలుపొందిన ఎమ్మెల్యేలతో పాటు అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కూడా మంత్రి సత్యకుమార్ ను సన్మానించిన వారిలో ఉన్నారు.


జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
పెనుకొండ ఇన్‌చార్జ్, పెనుకొండ టౌన్,
పెనుకొండ రూరల్, పరిగి


## జిల్లా కలెక్టరేట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

# ప్రమాణ స్వీకార లైవ్ స్ట్రీమింగ్ ఏర్పాటు..



అనంతపురం మేజర్ న్యూస్ : కృష్ణా జిల్లా కేసరిపల్లెలోని ఐటి టవర్ వద్ద బుధవారం ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో... భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర గవర్నర్ .అబ్దుల్ నజీర్ సమక్షంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం రాష్ట్ర మంత్రిగా ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం నుంచి లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్ రెడ్డి, డిటిసి వీర్రాజు, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్, డిఎంహెచ్ఓ డా. ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ పాల్ డా.రవికుమార్, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా. కిరణ్ కుమార్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో అంజన్ బాబు, డీఆర్డీఏ పిడి నరసింహా రెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఏపీఎంఐపి పిడి ఫిరోజ్ ఖాన్, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిసిఓ అరుణకుమారి, డిపిఎం ఆనంద్, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డిఎస్ఓ శోభారాణి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, డీఈవో వరలక్ష్మి, డిఎల్డిఓ ఓబులమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


















## ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా నడుపుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న నగరంలోని ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఏ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఆర్ఐవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు వేమన మాట్లాడుతూ నారాయణ, శ్రీచైతన్య, ఎస్ఆర్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ కోర్సులతో పాటు ఐఐటీ, నీట్, వివిధ కోర్సుల పేరుతో గ్రామీణ పేద విద్యార్థుల తల్లితండ్రులనుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని విమర్శించారు. నగరంలోని పలు కోచింగ్ సెంటర్లు ఇంటర్, ఐఐటీ, నీట్ కోర్సులు పేరుతో లక్షలాది రూపాయిలు వసూలు చేస్తూ ఆ విద్యార్థులను ప్రైవేట్, కార్పొరేట్ కళాశాల్లో అడ్మిషన్లు తీసుకుని తమ కోచింగ్ సెంటర్లల్లో తరగతులు నిర్వహిస్తున్నారన్నారు. వీటిపై అధికారులకు ఎన్ని మార్లు ఫిర్యాదులు చేసిన చర్యలు తీసుకోలేదన్నారు. చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐఎస్ఏ నాయకులు బాలకృష్ణ, నరేంద్ర, నవీన్ ,జితేంద్ర ,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ప్రమాణా స్వీకారాన్ని లైవ్‌లో వీక్షణ



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, మంత్రి వర్గం బుధవారం విజయవాడలో ప్రమాణాస్వీకారోత్సవాన్ని అనంతపురము రూరల్ మండలం రుద్రంపేటలోని ఎంఎండిఏ ఫంక్షన్ హాలులో ఎంపీడీవో పుల్లయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక తెరపై లైవ్ స్ట్రీమింగ్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి అనంతపురము రూరల్ మండల వ్యాప్తంగా ప్రజలు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తరలివచ్చి ముఖ్యమంత్రి ప్రమాణాస్వీకారాన్ని వీక్షించారు.

### రాష్ట్ర మంత్రిగా సత్యకుమార్
## ప్రమాణా స్వీకారంపై బిజెపి సంబరాలు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ధర్మవరం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన బిజెపి జాతీయ నాయకులు వై.సత్యకుమర్ రాష్ట్రమంత్రి వర్గంతో చోటు దక్కింది. బుధవారం అమరావతిలో ఆయన రాష్ట్రమంత్రిగా ప్రమాణాస్వీకారం చేశారు. దీంతో బిజెపి శ్రేణులు అనంతపురము నగరంలోని టవర్‌క్లాక్ వద్ద బాణసంచాలు పేల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిరణ్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు అశోక రెడ్డి, డాక్టర్ శ్రీధర్,సీనియర్ నాయకుల రామచంద్రయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా రాక్షస పాలన నడిచిందన్నారు. ప్రజలు ఏ క్షణం ఏం జరుగుతుందో అని ఒక భయాందోళనకరంగా గత ఐదు సంవత్సరాలు రాష్ట్రంలో జీవించారన్నారు. రాష్ట్ర ప్రజలు ఎన్డీఏకు అద్భుతమైన మెజార్టీ ఇవ్వడటంతో ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థిగా నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేపట్టారన్నారు. బిజెపిలో సాధారణ కార్యకర్త నుంచి అంచెంచలగా జాతీయ నాయకుడిగా ఎదిగి ధర్మవరంలో శాసనసభ సభ్యులుగా గెలిచిన వై సత్యకుమార్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవి రెడ్డి లక్ష్మీదేవి, వీరాంజనేయులు,నాగరాజ గుప్తా, వీరాంజనేయులు, మల్లేశ్వరి, రూప, సాకే శివశంకర్ ఇలియాజ్, గౌతమ్, నాగరాజు రాజేష్, ఈశ్వర్, చంద్రశేఖర్, చిరంజీవి, లక్ష్మీనారాయణ అయ్యన్న ,రామాంజనేయులు ఆశావాది రవికుమార్, శ్యాంసుందర్, పవన్, పాల్గొన్నారు.



# పుట్టపర్తిలో టిడిపి శ్రేణుల కోలాహలం

**–ప్రమాణ స్వీకార ప్రత్యక్ష ప్రసారం వీక్షించిన కార్యకర్తలు...**

పుట్టపర్తి మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించిన అనంతరం ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణస్వీకారం చేయగా, సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. పుట్టపర్తి పట్టణంలోని సత్యమ్మ దేవాలయం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సత్యమ్మ దేవతకు పొట్టేల్లను బలి ఇచ్చారు. పుట్టపర్తి పట్టణంలో పాటు ఎనుములపల్లి, బ్రాహ్మణపల్లి, మండల కేంద్రమైన బుక్కపట్నం, కొత్తచెరువు గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో పుట్టపర్తి పట్టణంలోని హనుమాన్ కూడలిలో చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలు చూసే అవకాశం కల్పించారు. మున్సిపాలిటీలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారాలను ప్రత్యక్షంగా వీక్షించి సంబరాలు చేసుకున్నారు. ముఖ్యమంత్రిగా



చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లు బుధవారం సాయంత్రం హనుమాన్ కూడలిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని అన్ని మండల కేంద్రాల తో పాటు పలు గ్రామాలలో కార్యకర్తలు సంబరాల జరుపుకున్నారు.

## కదిరిలో టిడిపి నాయకుల సంబరాలు

**– కేకులు కట్ చేసి సంతోషం వ్యక్తం చేసిన నాయకులు**



కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు నాలుగవసారి ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా కదిరి పట్టణంలో తెలుగు దేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబ రాలు జరుపుకు న్నారు. పట్టణంలోని వాల్మీకి విద్యా సంస్థల డైరెక్టర్ అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద కేక్ కట్ చేసి సంతోషం వ్యక్తం చేశారు. అలాగే టిడిపి నాయకులు బంగారు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో కేక్ ని కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు. అలాగే పట్టణంలోని వేమారెడ్డి కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి నాయకులు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పార్టీలు చేపట్టడం రాష్ట్రానికి ప్రజలకు శుభసూచకమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో నడుపుతారని తెలిపారు. అలాగే కదిరి ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్ను అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు సైతం ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని కొనియాడారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు పాల్గొన్నారు

## ఓబులంపల్లిలో చంద్రబాబు ప్రమాణ స్వీకార వేడుకలు

చెన్నై కొత్తపల్లి (మేజర్ న్యూస్) : నారా చంద్రబాబు నాయుడు నాలుగో సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ఓబూపంపల్లి టిడిపి నాయకు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రాజ్యసపాలనంతమైందని, ప్రజా ప్రభుత్వం వచ్చిందన్నారు. ఇక ప్రజలకు అంతా మంచే జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేసానీ పెద్దన్న, ఏజ్జే చన్నప్ప, బోయ అది, బోయ కిష్టప్ప, ఎజ్జే రాము,డోలా నారాయణరెడ్డి, కరే నాగేష్, కేశానీ నాగేంద్ర, నరసింగరయునిపల్లి ముత్యాలు, వెంకటశివరెడ్డి, కేశని గంగద్రి ,తదితరులు పాల్నన్నారు.



## నేడు బస్టాండ్ పార్కింగ్ వారపుసంత వేలం

లేపాక్షి మేజర్ న్యూస్ :-మండల కేంద్రమైన లేపాక్షి బస్టాండ్ పార్కింగ్ వసూలు చేయుటకు, వారపుసంత 2024-25 సంవత్సరానికి గాను బహిరంగవేలం గురువారం నాడు ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. వారపుసంతకు 30 వేలు, బస్టాండ్ పార్కింగ్ వసూలుకు 2 లక్షల రూపాయల డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చని ఆయన పేర్కొన్నారు.

## 15న హాకీ జట్టు ఎంపిక పోటీలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం స్థానిక ఆర్డీటీ స్టేడియంలో జిల్లా హాకీ జట్టు ఎంపిక పోటీలను ఈనెల 15న శనివారం నిర్వహిస్తున్నట్లు హాకీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి అనీల్ కుమార్ తెలిపారు. ఆసక్తి, అర్హత గల క్రీడాకారులు ఆధార్ కార్డ్, పదోతరగతి మార్కుల జాబితా, జనన ధ్రువీకరణ పత్రం, క్రీడా సామగ్రి, యూనిఫాంతో హాజరుకావాలన్నారు. ఎంపికైన జట్టు ఈ నెల 27 నుంచి ధర్మవరంలో నిర్వహించే రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి నూతన ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలి – ఎమ్మార్పీఎస్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీల సంక్షేమానికి నూతనట ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటి చైర్మన్ బీసీఆర్ దాస్ కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బుధవారం విజయవాడలో ప్రమాణాస్వీకారానికి బీసీఆర్ దాస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. అయితే వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రమాణస్వీకార సభకు వెళ్లకుండా బయట ఎల్ఈడి స్క్రీన్స్ ప్రమాణా స్వీకారాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా బీసీఆర్ దాస్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ పిలుపు మేరకు రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి గెలుపు కోసం ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు రెండునెలలుగా నిర్వీరామంగా కృషి చేశారన్నారు. రాష్ట్రముఖ్యమంత్రిగా చంద్రబాబు, మంత్రి పదవులు చేపట్టిన ఎమ్మెల్యేలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి జిల్లా లో మూడు మంత్రి పదవులు ఇచ్చి సంక్షేమానికి , అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్, ఎస్సీ కార్పోరేషన్ ద్వారా గత ప్రభుత్వంలో రద్దు అయిన 32 పథకాలను పునరుద్దరించాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో మహిళా ఎమ్మెల్యేలుగా ఎన్నికైన పరిటాల సునీతమ్మ , బండారు శ్రావణి శ్రీ, సవితమ్మ, సింధూర రెడ్డిలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అమర్ , కదిరప్ప , సప్లయర్స్ శివ, పాల్గొన్నారు.

# నూతన మంత్రులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శుభాకాంక్షలు

### చంద్రబాబు ప్రమాణం స్వీకారోత్సవంలో పాల్గొన్న దగ్గుపాటి

### ప్రమాణ స్వీకారం అనంతరం సహచర ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలిపిన దగ్గుపాటి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్లో నూతన ముఖ్యమంత్రిగా అలాగే మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు ఇతర నేతలకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేశారు. కృష్ణాజిల్లా కేసరపల్లి లోని ఐటీ టవర్ వద్ద జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో దగ్గుపాటి పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారం అట్టహాసంగా ముగిసిన తర్వాత చంద్రబాబుతో పాటు మంత్రులను ఆయన కలిశారు. నూతన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులు తీసుకున్నారు. ఆ తర్వాత నారా లోకేష్, పవన్ కళ్యాణ్ ఇతర మంత్రులను కలిసి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు దగ్గుపాటిని ఆప్యాయంగా పలకరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చంద్రబాబు ప్రమాణ స్వీకారంతో మంచి రోజులు వచ్చినట్లు అయిందన్నారు. గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ అదో గతిపాలైందని... అన్ని రంగాల్లో వెనుకబడిందని అన్నారు. ఇక నుంచి వీటన్నింటినీ చంద్రబాబు గాడిలో పెడతారన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావిస్తూ ఆయన పాలన సాగిస్తారని ఆకాంక్షించారు. ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచనతో ఉన్న పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లు మరింత మేలు చేకూరుస్తుందని అభిప్రాయపడ్డారు.

# ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా...

### శ్రీ కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామికి 101 టెంకాయలు సమర్పణ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** భారత ప్రధాని భరతజాతి ముద్దుబిడ్డ నరేంద్ర మోడీ చొరవతో, జనసేనాని కొణిదెల పవన్ కళ్యాణ్ సమయస్ఫూర్తితో మరియు నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఆంధ్రరాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అద్భుత విజయం మరియు గుంతకల్లు నియోజకవర్గంలో గుమ్మనూరు జయరాం శాసనసభ్యునిగా మరియు అనంత పార్లమెంట్ అభ్యర్థిగా అంబికా లక్ష్మీనారాయణ అఖండ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా కసాపురం జనసైనికుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో 101 టెంకాయలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయబాధ్యుడు వాసగిరి మణికంఠని బాణాసంచా పేలుస్తూ జనసైనికులు ఘన స్వాగతం పలికారు. అనంతరం తెలుగుదేశం నాయకులు, జనసేన నాయకులతో కలిసి సుప్రసిద్ధ శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి గర్భగుడి ముందర ఉన్న ఆంజనేయ స్వామి పాదాల చెంత 101 టెంకాయలు సమర్పించి విజయోత్సవానికి సూచకగా కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముకన్న గారి గుణశేఖర్, జనసేన జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్ సీనియర్ నాయకులు కసాపురం నందా, రామంజి, బండారు రామాంజనేయులు, కాశి, చిట్టి, గాజుల రాఘవేంద్ర, ఆటో రామకృష్ణ, నాగరాజు, మంజు, మైనార్టీ నాయకుడు దాదు, లారెన్స్, మంజునాథ్ మరియు జనసేన తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే పయ్యావుల కేశవకు మంత్రి పదవి దక్కడంతో...

# టిడిపి నాయకుల సంబరాలు

**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలి నందు పెద్ద సంఖ్యలో బాణాలు కాలుస్తూ నియోజకవర్గ ఎమ్మెల్యే అయినటువంటి పయ్యావుల కేశవకు మంత్రి పదవి దక్కడంతో టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



# రాష్ట్ర మంత్రిగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ప్రమాణం

### తెదేపా శ్రేణుల్లో నూతనోత్సాహం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం కొలువుదీరడంతో నియోజకవర్గ వ్యాప్తంగా తెదేపా నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఉరవకొండ శాసనసభ్యులు పయ్యావుల కేశవ్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేయడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలు వేసింది. కృష్ణాజిల్లా కేసరపల్లి సభా వేదిక సాక్షిగా రాష్ట్రమంత్రిగా పయ్యావుల కేశవ్ చేత రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించడంతో బుధవారం పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. స్థానిక కవిత హొటల్ వద్ద పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి అనంతరం మిఠాయిలు పంచుకున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబుతో పాటు రాష్ట్ర మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని తిలకించేందుకు ఉరవకొండ ఎంపీడీవో సుబ్బరాజు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రత్యక్ష ప్రసారాన్ని చూసేందుకు ప్రత్యేకంగా టీవీలు ఏర్పాటు చేశారు. ప్రసారాన్ని చూసేందుకు పెద్ద ఎత్తున హాజరైన డ్వాక్రా మహిళలు చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయగానే జై చంద్రబాబు జై జై చంద్రబాబు అని నినదించారు. పయ్యావుల కేశవ్ కు రాష్ట్ర మంత్రి పదవి వరించడంతో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. తెదేపా, జనసేన, భాజపా కార్యకర్తలు పార్టీ జెండాలు పట్టుకొని ద్విచక్ర వాహనాల్లో ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కేజే కుల్లాయప్ప, కండక్టర్ తిమ్మప్ప, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, నిమ్మల ప్రసాద్, మాజీ ఎంపీటీసీ సుంకన్న, శంకర సుదర్శన్, పెద్ద ముష్టూరు రామకృష్ణ, ఇంద్రావతి సుధాకర్, మాజీ సర్పంచ్ ఓబులేసు, ఈడిగ విశ్వనాథ్, మణీ చౌదరి, తాజుద్దీన్, పార్టీ ఎస్సీ విభాగం నాయకులు వరప్రసాద్,వార్డు సభ్యులు రామాంజనేయులు, వేల్పుల వాసుదేవుడు, ఆటో శీన తదితరులు పాల్గొన్నారు.

### సీఎం చంద్రబాబు నాయుడు కి, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన గుండ్లపల్లి శాంతిరాణి



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** బుధవారం రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ముఖ్య మంత్రిగా 4వ సారీ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా నారాచంద్రబాబు నాయుడు కి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేసుకుంటు మరియు గుంతకల్లు నియోజకవర్గ శాసన సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నకి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ అలాగే నూతనంగా ఏర్పడినటువంటి ప్రభుత్వాని కి క్యాబినెట్ హొదాలో బుధవారం రోజున ప్రమాణ స్వీకారం చేసినటువంటి మంత్రులకు అఖిలభారత దళిత గిరిజన సంక్షేమం సంఘం తరుపున అఖిల భారత దళిత గిరిజనుల సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుండ్లపల్లి శాంతి రాణి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాంతిరాని మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వం ప్రజల కష్టాలు తెలుసుకుని తీర్చడంలో ముందు ఉంటుందని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సమస్యలను ఈ ప్రభుత్వం పరిష్కరించాలని, రాష్ట్ర ప్రజలు సరైన నాయకులను ఎన్నుకున్నారని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.ద

# ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారాన్ని వీక్షించిన గుమ్మగట్ట వాసులు



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 4వ ప్రమాణ స్వీకారం చేయుచున్న నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని వీక్షించడానికి గురుకుల పాఠశాల గుమ్మగట్ట గ్రామం నందు ఉదయం 10.00 గం లకు లైవ్ టెలికాస్ట్ ఏర్పాట్లు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి మండలంలోని అందరూ సర్పంచులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, కో ఆప్షన్ సభ్యులు, వార్డ్ మెంబర్ సభ్యులు, మహిళా సంఘం ప్రతినిధులు, అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల ప్రజలు, కార్యకర్తలు, మండల స్థాయి గ్రామస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొని వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గౌరీ దేవి, సురేష్ బాబు, మండల కన్వీనర్ గిరిమలప్ప, గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, బి టి పి క్రిష్టప్ప, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికు హార్దిక శుభాకాంక్షలు తెలిపిన బిఎస్ కృష్ణారెడ్డి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** బుధవారం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నారా చంద్రబాబు నాయుడును తెలుగుదేశం పార్టీ లీగల్సేల్ రాష్ట్ర కార్యదర్శి, జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి, జాతీయ కార్యదర్శి రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది, డాక్టర్ బిఎస్ కృష్ణారెడ్డి హార్ధిక శుభాకాంక్షలు తెలియజేశారు.

# చంద్రబాబు ప్రమాణస్వీకారం చూసేందుకు భారీగా తరలిన మహిళలు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న చంద్రబాబు నాయుడుని కనేకల్ శ్రీ చిక్కనేశ్వర స్వామి ఫంక్షన్ హాల్ టీవీ స్క్రీన్ లో చూసేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో తండోపతండాలుగా వచ్చారు. ఎన్డీఏ కూటమి అత్యధిక మెజార్టీతో విజయం సాధించి విజయవాడలో నారా చంద్రబాబు నాయుడు నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో కనేకల్ శ్రీ చికనేశ్వర ఫంక్షన్ హాల్ నందు టీవీ స్క్రీన్ ఏర్పాటుచేసి ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ప్రజలు చూసేందుకు అవకాశం కల్పించారు. టీ ప్రమాణ స్వీకారం ఉత్సవానికి ప్రజల తండోపతండాలకా వచ్చారు. కళ్యాణ మండపం పట్టక బయటే ఉండి పోయారు ముందుగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ చిక్కనేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయ కొట్టి బాణాసంచా పేల్చారు. నారా చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్ ప్రమాణం చేస్తున్న సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేసి కేరింతలు కొట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి హాజరైన గమ్మనూరు జయరాం, పత్తి హిమబిందు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకార కార్యక్రమానికి గుంతకల్లు నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాంతో అనంతపురం జిల్లా డాక్టర్ సెల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా.పత్తి హిమబిందు హాజరైయ్యారు.



## రాష్ట్రానికి శుభసూచిక సమయమిది

### - యువ నాయకులు గోపెన రాంప్రసాద్

నల్లచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్రముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేయడం, జనసేనాని పీఠాపురం ఎమ్మెల్యేగా పవన్ కళ్యాణ్ ఎన్నిక అవ్వడం రాష్ట్ర అభి వృద్ధికి, ప్రజలకు శుభ సూచికం అని యువ నాయకులు కృష్ణా హెూటల్ యజమాని గోపెన రాంప్రసాద్ అన్నారు. బుధవారం కూటమి ప్రజాప్ర తినిదులు ప్రమాణ స్వీకారం సందర్భంగా మండల కేంద్రంలో బస్టాండ్ కూడలిలో ఘనంగా బాణ సంత పేల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకు న్నారు. యువ నాయ కులు గోపెన రాం ప్రసా ద్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ఘనవిజయం రాష్ట్ర అభివృద్ధికి పునాదని., ప్రజలను నిరంతరం మభ్య పెడుతూ, పావ లా ఇచ్చి పదిరూపా యలు లాక్కొనే నియం త ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ది చెప్పారని, చంద్రన్న పాలనతోనే ప్రజలు సుఖ సంతో షాలుతో జీవిస్తారని, ప్రజానేత కదిరి ఎమ్మెల్యే కందికుంట వేంకటప్రసాద్ ఆధ్వ ర్యంలో కదిరి నియో జక వర్గం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందన్నారు. కార్యక్రమంలో మోహన రాయల్, గిలేట్ వెంకటర మణ, మహేష్, అఖిల్, అసురు, బాలు, ఫయాజ్, సోము, నరేష్, రాజు, అశోక్, వినోద్ అభిమానులు పాల్గొన్నారు

## టిడిపి శ్రేణుల సంబరాలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ :రాష్ట్ర ముఖ్యమంత్రి గా టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా మండల కేంద్రం లోని బస్టాండ్ కూడలి నం దు భారీగా బాణా సంచా కాల్చి, కేకు కోసి ఒకరికోకరు తినిపించుకుని ఆనందంగా సంబరాలు జరుపుకున్నారు. నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గా చంద్ర బాబు నాయుడు ప్రమాణ స్వీకారం ఎంతో ఆనందదా యకం అని, రాష్ట్ర ప్రజలు శ్రేయస్సే ధ్యే యంగా పాలన అంది స్తారని, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ నేతృత్వంలో అభివృద్ధి అడుగులు వేస్తుందన్నారు.జై టిడిపి..జై కందికుంట అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జొన్న హర్షవర్ధన్ నాయుడు, మాజీ జడ్పీటిసి అబ్దుల్ ఖాదర్, నాసు నరసింహులు, బావాజీ, మల్లి నాయుడు, వేణు, గంగులప్ప, గుత్తి కిష్ట, రియాజ్, ఫిరోజ్, మురళీ, శ్రీనివాసులు, అమరలతో పాటు పెద్ద ఎత్తున అభిమా నులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో చేనేతల సంబరాలు

ధర్మవరం మేజర్ న్యూస్: రాష్ట్ర మంత్రిగా సత్యకుమార్యాదవ్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పట్టణంలోని బుధవారం నేసేపేటలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాంగళ్యస్కిల్క్స్ ఆధ్వర్యంలో జింకా బ్రదర్స్ జింకానాగభూషణ, జింకాగిరి, జింకాపురుషోత్తంలు 'కేక్ కట్ చేసి అనంతరం బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకు న్నారు. అదేవిధంగా చేనేతసెల్ రాష్ట్ర సభ్యుడు గుం డాపుల్లయ్య, జిల్లా కార్యవర్గసభ్యుడు పుట్లూరు నరసింహులు, చేనేత ప్రముఖులు తీరంపురం ప్రసాద్, మెటికలకుళ్లాయప్ప దత్తాత్రేయ, శివ, రామాంజినేయులు, శీలంరాజు, పురందర దాసు, మేకల కుమార్ లు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. సత్యకుమార్ యాదవ్ చేనేతలను ఆదుకునేందుకు ప్రత్యేక కృషిచేస్తారని ఆశిసున్నామన్నారు.



## చంద్రబాబు ప్రమాణస్వీకారం సందర్భంగా సంబరాలు



లేపాక్షి మేజర్ న్యూస్:-తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు నాలుగవసారి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా మండల కేంద్రమైన లేపాక్షి పంచాయతీలోని గలిబిపల్లిలో టిడిపి నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం జెండాను ఆవిష్కరించారు. గ్రామంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకోవడం జరిగింది బాణాసంచాలు పేల్చి స్వీట్లు పంచి ఆనంద వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం జై చంద్రబాబు నాయుడు జై జై చంద్రబాబు నాయుడు జై బాలయ్య జై జై బాలయ్య అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు ఈడిగ శంకర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే నాయకుడు చంద్రబాబు నాయుడు మాత్రమే అని కొనియాడారు.గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ,రాష్ట్ర ప్రజలను అధోగతి పాలు చేసిందని అభివృద్ధిలో రాష్ట్రాన్ని 30 ఏళ్ల వెనక్కి నెట్టిందని. రాష్ట్ర అభివృద్ధి జరగాలన్న ,ప్రజలు సుభిక్షంగా, సురక్షితంగా బ్రతకాలఅన్న తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని వారు కొనియాడారు. హిందూపురం అభివృద్ధి నందమూరి బాలకృష్ణ చేసినందుకే మూడవసారి అఖండ మెజార్టీతో ఆయనకు ప్రజలు పట్టం కట్టారన్నారు ప్రతిపక్షంలో ఉన్న తన సొంత నిధులతో అనేక కోట్లు వెక్షించి హిందూపురం నియోజకవర్గం అభివృద్ధి వైపు నడిపిన ఘనత నందమూరి బాలకృష్ణ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ క్రీడా మైదానంలో ఎల్ఈడి స్క్రీన్‌లో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార వీక్షణ

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం రోజున టిడిపి పార్టీ అధినేత, అధ్యక్షులు, నాలుగవసారి ముఖ్యమంత్రి అయినా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణం స్వీకార మహెూత్సవ వేడుకలను ఎల్ఈడి స్క్రీన్ లో ప్రజల కొరకు టిడిపి శ్రేణులు ఏర్పాటు చేశారు. ఈ ప్రమాణ స్వీకార మహెూత్సవ వేడుకలను చూడడానికి వేలాదిమంది ఎల్ఈడి స్క్రీన్ లో ప్రమాణ స్వీకార వీక్షణ గావించడం జరిగింది. టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి పార్టీల ఎన్డీఏ ప్రభుత్వ ప్రమాణ స్వీకారం ప్రజలు ఉద్యోగులు వీక్షించేలా తగు చర్యలు కూడా అధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టడం జరిగింది. వేలాదిమంది నియోజకవర్గ ప్రజలు, అభిమానులు, ఎన్డీఏ విభాగం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవ సమయం రాగానే కేరింతలు, విజిల్లతో దద్దరిల్లింది. ఆయన ప్రమాణ స్వీకారోత్సవానికి మహిళలు స్క్రీన్ కు ముందు మంగళహారతులు కూడా ఇచ్చారు. జై చంద్రన్న, జై ఎన్డీఏ కూటమి, జై జనసేన, జై జై బిజెపి, భారత్ మాతాకీ జై అన్న నినాదాలు క్రీడా మైదానంలో మారుమోగాయి. క్రీడా మైదానం అంతా ప్రమాణ స్వీకారోత్సవ వేడుకల్లో అందరూ మునిగిపోయారు. ఏర్పాటు పట్ల అందరూ కూడా కృతజ్ఞత తో కూడిన హర్షం వ్యక్తం చేశారు. నారా



చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, సత్య కుమార్ యాదవుల ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహాన్ని పార్టీ శ్రేణుల్లో కలిగించాయి. ఏది ఏమైనా ఎన్ డి ఏ కూటమి తరఫున సత్య కుమార్ యాదవ్ గెలుపు కొరకు కృషి చేసిన వారందరికీ ఇదొక మంచి అవకాశంగా, ఆనందపరితంగా ఉండిపోయి సాగింది. సత్య కుమార్ యాదవ్ 45 రోజుల్లోనే ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రచారం నిర్వహించి, అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొంది, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో మంచి మన్ననలు పొందిన సత్య కుమార్ యాదవ్ కి మంత్రివర్గంలో స్థానం రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## సవితమ్మకు మంత్రి పదవి...
## సంబరాల్లో టిడిపి శ్రేణులు



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : నియోజకవర్గ ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సవితమ్మకు మంత్రి పదవి రావడంతో మండలంలోని టిడిపి శ్రేణులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. బుధవారం సవితమ్మకు మంత్రి పదవి ప్రకటించడంతో మండల పార్టీ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చేరుకొని దివంగత నేత ఎన్టీఆర్, సవితమ్మ తండ్రి మాజీ మంత్రి రామచంద్రారెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. పార్టీ కార్యాలయం వద్ద, ఎన్టీఆర్ సర్కిల్లో టపాసులు పేల్చి ఆనం దాన్ని పంచుకున్నారు. సవితమ్మకు మంత్రి పదవి ఇవ్వడంతో వారు చంద్రబాబునాయుడు, లోకేష్, బాలకృష్ణ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చల్లపల్లి రామకృష్ణ, మండల యూత్ అధ్యక్షుడు కోతల ప్రసాద్, మండల రైతు సంఘం అధ్యక్షుడు నల్లగొండ రాయునిపల్లిపల్లి హరి, అనసూయమ్మ, రత్నమ్మ, తూముకుంట బాలు, హనుమంతు, ప్రభాకర్, మహేంద్ర, రమణ, టిడి బాబా, శ్రీనివాసులు, శేషప్ప, డివి నాగేంద్ర, బోయ అశోక్, రంగా రామాంజనేయులు, పెద్ద కోడిపల్లి నాగప్ప, మజ్జిగ రమేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్యం నిర్వహణపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలి

ఉరవకొండ, మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు దోమల వ్యాప్తి పెరిగి కాలానుగున వ్యాధులు సోకే ప్రమాదం పొంచి ఉందని, గ్రామాల్లో పారిశుద్ధం పనుల నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక పర్యవేక్షణ కలిగి ఉండాలని ఉరవకొండ ఎంపీడీవో సుబ్బరాజు తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణంలోని వార్డు సచివాలయాలు, మండల వ్యాప్తంగా గ్రామ సచివాలయాల్లో సిబ్బంది ప్రభుత్వ కార్యక్రమాల పట్ల ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం పనులు మెరుగుపరచాలని సూచించారు. దోమల ఉధృతితో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని దోమల నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. మురుగు నీటి కాలువల్లో పేరుకుపోయిన పూడికతో పాటు చెత్తాచెదారాన్ని తొలగించాలని చెప్పారు. పరిసర ప్రాంతాల్లో మురుగునీటి నిల్వలు లేకుండా ప్రజల్లో అవగాహన కలిగించాలని తెలిపారు. సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించేలా వారిపై పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు సకాలంలో అందించేందుకు సచివాలయ సిబ్బంది తమ విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి చంద్రమౌళి, పరిపాలన అధికారి జయరాములు, ఉరవకొండ పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం సందర్భంగా

# అంబరాన్నంటిన సంబరాలు

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తురు మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయబోతున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు, నందమూరి బాలకృష్ణ కు టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు, అభినందనలు తెలియజేశారు. అనంతరం చిలమత్తూర్ బస్టాండ్ ఆవరణంలో గల ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పులహారాలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాల్గవ సారీ ప్రమాణ స్వీకారం చేయబోతున్న సందర్భంగా చిన్నమత్తూరు బస్టాండ్ ఆవరణంలో లైవ్ స్క్రీన్ ఏర్పాటు చేశారు అందులో చంద్రబాబు నాయుడు అను నేను అన్న మాట వినపడగానే తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు జై చంద్రబాబు జై బాలయ్య అంటూ గట్టిగా కేకలు వేశారు దీనితో మండల వ్యాప్తంగా పండగ వాతావరణంగా నెలకొంది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గౌరీ శంకర్, నాగరాజు యాదవ్, లక్ష్మీనారాయణ యాదవ్, మల్లి, నరేంద్ర, నరసింహమూర్తి, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు జనసేన నాయకులు చిన్న ప్రవీణ్, రమణ, శ్రీనివాసులు, జయచంద్ర, మరియు జనసేన కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అపార్ట్మెంట్లలో స్కూల్‌ను నడుపుతున్న భాష్యం స్కూల్‌ను సీజ్ చేయాలి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అపార్ట్మెంట్లలో నడుపుతున్న భాష్యం స్కూల్ ను సీజ్ చేయాలని బుధవారం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భాష్యం పాఠశాల దగ్గర ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయిస్వామి ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యనుమల నరేష్ ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పృథ్వి వి ఎన్ ఐ వి రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణయ్య ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఓబులేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ అనంతపురం నగరంలో అపార్ట్మెంట్లలో విద్య సంస్థలు నడుపుతున్న భాష్యం స్కూల్లో సీట్ చేయాలని డిమాండ్ చేశారు. కమర్షియల్ బిల్డింగ్లలో నడుపుతున్న వాటికి గ్రౌండ్ లేకపోయినా నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఇష్టానుసారంగా విద్యాసంస్థలకు అనుమతులు మంజూరు చేస్తున్న డిప్యూటీ డిఈఓ శ్రీనివాసరావును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.. భాష్యం పాఠశాలలో పాఠశాల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్ముతున్నారని జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలియజేసిన స్పందించలేదని మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధన తుంగలో తొక్కుతూ రకరకాల కోర్సులు ఏర్పాటు చేసుకొని ఒక్కొక్క కోర్టుకు ఒక్కొక్క ఫీజు చొప్పున విద్యాసంస్థల వసూలు చేస్తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలిసిన చూసీచూడనట్టు వివరిస్తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారుల పైన మండిపడ్డారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు పట్టికను నగరంలో ఏ విద్యాసంస్థలు పాటించకుండా ఆ ఫీజు పట్టికను తుంగలో తొక్కుతున్నారని పేర్కొన్నారు. సెలవు దినాలలో తరగతులు నిర్వహిస్తున్న భాష్యం స్కూల్ ను సీజ్ చేయాలని పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్లు చేస్తు, నిబంధనలను తుంగలో తొక్కుతూ పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న అపార్ట్మెంట్లో నడుపుతున్న భాష్యం స్కూల్ ను వెంటనే సీట్ చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు హనుమంతు రాయుడు వంశీ మంజునాథ్ ఉమా మహేష్ హరికృష్ణ హర్ష శేఖర్ రారాజు ఆనంద్ నిశాంత్ కార్తీక్ యశ్వంత్ కుమార్ అభి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# హిందూపురంలో అంబరాన్నంటిన సంబరాలు

హిందూపురం మేజర్ న్యూస్:-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బుధవారం నాడు ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగా హిందూపురం పట్టణంలో స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో నందమూరి తారకరామారావు విగ్రహం వద్ద నియోజకవర్గ తెలుగుదేశం, బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు వేల సంఖ్యలో పాల్గొని ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచాలు పేల్చి, కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ప్రమాణ స్వీకారం చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కి, ఎన్డీఏ కూటమి మంత్రివర్గ సభ్యుల కు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రమాణ స్వీకార మహోత్సవం తిలకించే విధంగా ఎల్ఈడి ప్యానల్ స్క్రీన్ తో లైవ్ ఏర్పాటు చేశారు. కూటమి నాయకుల సంబరాలు అంబరానికి అంటాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నేటితో అభివృద్ధి మొదలైందని రాష్ట్రాన్ని ముందుకు నడిపించే నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని రంగాలు అభివృద్ధి ధ్యేయంగా ముందుకు నడిపించే ఈ ప్రభుత్వం ఆశీర్వదించిన రాష్ట్ర ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం బిజెపి జనసేన సీనియర్ నాయకులు ,మహిళా నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

